తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :19 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం జులై 14, 2025, పేజీలు -12, వెల -5/-


Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

## కోట అస్తమయం...



**హైదరాబాద్,13(తెలుగు వెలుగు):** తెలుగు చలనచిత్ర రంగంలో సంచలన న టుడు కోటా శ్రీనివాసరావు (83) క న్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆ యన ఈ తెల్లవారుజామున 4 గం టలకు హైదరాబాద్ ని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కోటా శ్రీని వాసరావు దాదాపు 750కు పై గా సినిమాల్లో నటించారు. లెజెం డరీ నటుడి మృతితో తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.కోట శ్రీనివాస్ రావు సినీ ప్రస్థానం%ౌ%1978లో ప్రాణం ఖరీదు సిని మాతో సినీరంగ ప్రవేశం చేసిన కోటా 750కిపైగా చిత్రాల్లో నటించా రు. తన 4 దశాబ్దాల సినీ ప్రయాణంలో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, కమెడియన్‌గా ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. తొమ్మిది నది పురస్కారాలు అందుకున్న ఆయనను 2015లో కేంద్ర ప్రభు త్వం పద్మశ్రీ పురస్కారం అంది ంచింది. ఆయనకు ఇద్దరు కుమా ర్తెలు, ఒక కుమారుడు కోటా ప్రసాద్ ఉన్నారు. 2010 జూన్ 21న రోడ్డుప్రమాదంలో ప్రసాద్ మృతిచెందారు. 1942 జులై 10న మిగతా2లో



- ఇదే అదునుగా పక్కకు తప్పించాలని సంఘ్ ప్లాన్
- పార్టీ, ప్రభుత్వంపై పట్టుకోసం సంఘ్ పరివార్ పావులు
- ఎన్నికల ముందునుంచే వివాదం!
- పాలనపై పట్టుకోల్పోతున్న ప్రధాని నరేంద్ర మోదీ
- అందుకే 75 ఏండ్లకు రిటైర్మెంట్ అంశం తెరమీదికి
- నిలువరించేందుకు బీజేపీ, ప్రభుత్వ పెద్దల యత్నం

# ఆరెస్సెస్ వర్సెస్ బీజేపీ..

**హైదరాబాద్,జులై 13(తెలుగు వెలుగు):** ఆరెస్సెస్, బీజేపీ.. రెండూ వేర్వేరు కాదు, శరీరాలు వేరైనా ఆత్మ ఒక్కటే అన్నట్టుగా రెండు వ్యవస్థలు కలిసి మెలిసి పనిచేస్తాయి. కానీ ఈ భావన ఇప్పుడు పూర్తిగా చెదిరిపోయింది. ఆరెస్సెస్ చెప్పినట్టే బీజేపీ వింటుందని గతంలో అనుకునేవారు. కానీ మోదీ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. బీజేపీ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడం వంటివి జరిగిపోయాయి. ప్రధాని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కొందరు ముఖ్య నేతలు కలిసి నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఆరెస్సెస్‌తో సంప్రదింపులు జరిపే సంప్రదాయానికి స్వస్తి పలికారని ఎప్పటినుంచో ప్రచారంలో ఉన్నది.మోదీ బలమైన నేతగా ఉండటంతో ఆరెస్సెస్ మిగతా2లో

### రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యుల
# నామినేట్



**న్యూఢిల్లీ,జులై 13(తెలుగు వెలుగు):** దేశంలో రా జ్యసభకు ఖాళీ అయిన స్థానాల్లో నలుగురు కొత్త సభ్యుల నియామ కానికి ప్రక్రియ మొదలైంది. రాష్ట్ర ప తి ద్రౌపది ముర్ము తాజాగా ఆయా ఖాళీలకు నామినేట్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. ఇప్పటికే పలు వురు సభ్యుల పదవీకాలం ముగి యడంతో వారి స్థానంలో కొత్త స భ్యులను నామినేట్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. సాహిత్యం , సైన్స్, కళలు, సామాజిక సేవ తది తర రంగాలలో విశేష సేవలందించి న ప్రముఖులను రాజ్యసభకు నా మినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉన్న విష యం విదితమే.రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారం తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా మిగతా2లో



### ఉజ్జయిని అమ్మవారికి
# పట్టువస్త్రాలు
### - సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జులై 13(తెలుగు వెలుగు):**ఉజ్జయిని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సంతోషంగా జీవించాలని కోరుకున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సికిం ద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద యం 11 గంటల ప్రాంతంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు మిగతా2లో



## మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కేస్తాం: తీన్మార్ మల్లన్న


**హైదరాబాద్,జులై 13(తెలుగు వెలుగు):** మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మల్లన్న గన్ మెన్లు గాల్లో కాల్పులు జరిపారు. అయితే ఈ దాడిపై మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కవిత, మిగతా2లో

## బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారు: జగన్



2లో

# గూడ్స్ రైలులో భారీ అగ్నిప్రమాదం
### - పలు రైళ్లు నిలిపివేత



**చెన్నై జులై 13(తెలుగు వెలుగు):** చెన్నై తిరువళ్లూరు సమీపంలో ఇంధనంతో వెళ్తున్న సరుకు రవాణా ( గూడ్స్) రైలులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పోర్టు నుండి చము రుతో వెళ్తున్న సరుకు రవాణా రైలులో అకస్మా త్తుగా పట్టాలు తప్పడంతో మంటలు చెలరే గాయని సమాచారం. ఎగసిపడుతున్న మంటల కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో కప్పబడి ఉంది. రైలులో ఇంధనం ఉన్నందున మంటలు మరింత వ్యాపిస్తాయని ఆందోళన చెందుతున్నారు అధికారులు. అగ్నిప్రమాదం మిగతా2లో

## సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయింది: కేసీఆర్




**హైదరాబాద్,జులై 13(తెలుగు వెలుగు):** ప్రఖ్యాత నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విభిన్న మైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో మిగతా2లో

## ఆడబిడ్డలను ఆగౌరవించడమంటే ఇలాంటి వ్యాఖ్యలే నిదర్శనం
### - తీన్మార్ మల్లన్నపై శాసనమండలి చైర్మన్, డీజీపీకి ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు



**హైదరాబాద్,జులై 13(తెలుగు వెలుగు):**ఆడబి డ్డలను ఎంతగానో గౌరవించే తెలం గాణలో చట్టసభలో సభ్యుడిగా ఉ న్న వ్యక్తి హేయమైన వ్యాఖ్యలు చే యడం దారుణమని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశా రు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్య లు తీసుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి విజ్ఞ ప్తి చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని చైర్మన్ నివాసంలో గుత్తా సు ఖేందర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు మిగతా2లో

## కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖుల సంతాపం



**హైదరాబాద్ జులై 13(తెలుగు వెలుగు):** ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు ఈ తెల్లవారుజామున కన్ను మూసారు. కృష్ణా జిల్లా కంకి పాడులో 1942, జులై 10న జన్మించిన కోట శ్రీనివాసరావు మిగతా2లో

# ఆరెస్సెస్ వర్సెస్ బీజేపీ..

(మొదటి పేజీ తరువాయి)

కూడా దాదాపు దశాబ్దకాలంగా మౌన ప్రేక్షకుడి పాత్ర పోషించింది. కానీ గతేడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మోదీ ప్రాభవం తగ్గుతున్నదని ఆరెస్సెస్‌కు అర్థమైంది. అంతే.. పార్టీపై పట్టుకోసం సంఘ్ తీవ్రంగా శ్రమిస్తున్నది. దీనిని నిలువరించేందుకు కొందరు బీజేపీ నేతలు, ప్రభుత్వ పెద్దలు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ 75 ఏండ్ల అంశాన్ని తెరమీదికి తెచ్చారన్న చర్చ జరుగుతున్నది. **తగ్గిపోతున్న మోదీ ప్రాభవం** వాస్తవానికి ఆరెస్సెస్‌లో నిబంధనలు కచ్చితంగా పాటిస్తుంటారు. బీజేపీ పాలనలో ప్రభుత్వ వ్యవహారాల్లో సంఘ్ జోక్యం చేసుకోవడం కూడా పరిపాటే. కానీ మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. మోదీ ప్రాబల్యం పెరిగిపోతుండగా, ఆరెస్సెస్‌తో సంబంధాలు దిగజారిపోయాయి. సంఘ్‌తో సంబంధం లేకుండా మోదీ చెప్పిందే వేదవాక్కు అనే స్థాయిలో హవా నడిచింది. కానీ 2024 ఎన్నికల నాటికి మోదీ ఇమేజ్ తగ్గిందని ఆరెస్సెస్ గుర్తించిందని చెప్తున్నారు. అందుకే క్రమంగా పార్టీపై తన పట్టును పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నదని పేర్కొంటున్నారు. 2024 ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో సంఘ్‌కు కొత్త ఆయుధం దొరికినట్టయిందని, ఆ తర్వాత కూడా మోదీ తరుచూ పాలనలో తప్పిదాలు చేస్తుండటం మరింత కలిసి వచ్చిందని వివరిస్తున్నారు.ఆపరేషన్ సిందూర్‌తో మోదీ డొల్లతనం బయటపడిందని ఆరెస్సెస్ భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌కు ఎలాంటి నష్టం జరగలేదని ప్రభుత్వం చెప్పు వచ్చింది. భారత్‌కు జరిగిన నష్టంపై ఒక్క ఆధారమైనా చూపగలరా? అంటూ జాతీయ భద్రతా సలహాదారుల అజిత్ ధోవల్ సవాల్ విసిరారు. కానీ, సైనికాధికారులు ఇందుకు విరుద్ధంగా ప్రకటనలు చేశారు. భారత్‌కు ఎంత నష్టం జరిగిందనేది ముఖ్యం కాదని, పైలట్లు అందరూ తిరిగి వచ్చారని, వ్యూహాత్మక తప్పిదాలను వెంటనే సవరించుకున్నామని సీడీఎస్ అనిల్ చౌహాన్ ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పారు. తాము ఒప్పందాలపై సంతకాలు చేస్తుంటామని, కానీ ఆయుధాలు సమయానికి తమ చేతికి అందవని సాక్షాత్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ముందే ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెగేసి చెప్పారు.దేశ రక్షణ విషయాల్లోనే అధికారులు ఇలా బహిరంగంగా విమర్శించడం అంటే మోదీ ప్రభుత్వాన్ని పట్టించుకోనట్టేనని ఆరెస్సెస్ భావిస్తున్నదట. ఈ పరిణామాల నేపథ్యంలోనే మోదీ రిటైర్మెంట్‌ను తెరమీదికి తెచ్చినట్టు సమాచారం. 'ఆరెస్సెస్, బీజేపీ మధ్య 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు నుంచే ఆధిపత్య పోరు నడుస్తున్నది. తామే గెలవాలని రెండు వైపులా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. టగ్ ఆఫ్ వార్ కారణంగానే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి ఎన్నికలు ఆగిపోయాయి. మా మనిషి రావాలంటే, మా మనిషి రావాలని రెండు వ్యవస్థలూ ప్రయత్నిస్తున్నాయి' అని సీనియర్ ఆరెస్సెస్ నేత ఒకరు తెలిపారు. సంఘ్, బీజేపీ మధ్య ఇప్పట్లో సయోధ్య కుదిరే సూచనలు కనిపించడం లేదని, కాబట్టి ఇప్పట్లో జాతీయ అధ్యక్షుడి ఎంపిక జరగదని స్పష్టం చేశారు. **దల్ అయినా అమిత్ షా..** ప్రస్తుతం అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో అమిత్ షా ప్రభావం తగ్గిందనేది బహిరంగ రహస్యం. ప్రస్తుతం అమిత్ షా వయసు దాదాపు 60 ఏండ్లే. ఇంకా 15 ఏండ్లు కొనసాగే అవకాశం ఉన్నది. కానీ ఆయన తన రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి చెప్పడం అనుమానాలకు తావిస్తున్నది. వాస్తవానికి పార్టీలో అయినా, ప్రభుత్వంలో అయినా మోదీ ఉంటేనే అమిత్ షాకు విలువ. మోదీ లేకుంటే అమిత్ షా ఉండే పరిస్థితి లేదు. కాబట్టి అమిత్ షా తన రిటైర్మెంట్ గురించి మాట్లాడుతున్నారంటే.. మోదీ రిటైర్మెంట్ దగ్గర పడ్డట్టేనని సీనియర్లు చర్చించుకుంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల చేస్తున్న విమర్శలు, నర్మగర్భ వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చుతున్నాయని అంటున్నారు. దేశంలో సంపద ధనికుల దగ్గరే పోగవుతున్నదని, తమ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిందని ఆయన ఇటీవల చేసిన వ్యాఖ్యలు చేశారు.ఇక తాజాగా '11 ఏండ్లలో మీరు చూసింది న్యూస్ రీల్ మాత్రమే, అసలు సినిమా ముందుంది' అంటూ వ్యాఖ్యానించారు. దీనిని బట్టి ప్రధాని మార్పు ఖాయమని, కొత్త నేత సారథ్యంలో మరింత చురుగ్గా పనిచేస్తామని చెప్పన్నారని విశ్లేషిస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా మోదీకి 75 ఏండ్ల వయసు నిబంధన నుంచి మినహాయింపు ఉన్నదని మోహన్ భాగవత్ గతంలో వ్యాఖ్యానించారని, కానీ ఇప్పుడు ఎవరైనా రిటైర్ కావాల్సిందేనని పరోక్షంగా అల్టిమేటం జారీ చేశారని చెప్తున్నారు. ఈ పరిణామాలన్నింటి దృష్ట్యా మోదీ రిటైర్మెంట్ ఖాయమని ఆరెస్సెస్ వర్గాలు చెప్తున్నాయి. విద్యాసాగర్‌రావు, వెంకయ్యనాయుడు, మురళీ మనోహర్ జోషి, యశ్వంత్ సిన్హా తరహాలోనే మోదీని కూడా సాగనంపుతారని స్పష్టం చేస్తున్నాయి. **మోదీ మద్దతుదారులు ఇలా..** మోదీ మద్దతుదారులు మాత్రం 75 ఏండ్ల నిబంధనేమీ లేదని, మోదీ కొనసాగుతారని చెప్పుకుంటున్నారు. 'నేను జాతీయ అధ్యక్షుడిగా పనిచేశాను. కానీ ఇప్పటివరకు పార్టీలో 75 ఏండ్ల నిబంధన ఏమీ లేదు. అలాంటి నిర్ణయం కూడా తీసుకోలేదు. పార్టీ రాజ్యాంగంలోనూ ఎక్కడా పొందుపరచలేదు' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బల్లగుద్దిమరీ చెప్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం ఓ సందర్భంలో 'పార్టీ రాజ్యాంగంలో ఇలాంటి నిబంధన లేదు' అని స్పష్టం చేశారు. మరికొందరు కర్ణాటక మాజీ సీఎం సిద్దరామయ్య ఉదంతాన్ని ఉదహరిస్తున్నారు. 2019లో ఆయన 76 ఏండ్ల వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని చెప్తున్నారు. సంఘ్‌లో శారీరకంగా ఫిట్‌గా ఉన్నంత కాలం పనిచేస్తారని, వయసు పరిగణనలోకి తీసుకోరని చెప్తున్నారు. గతంలో ఆరెస్సెస్ చీఫ్‌లుగా పనిచేసినవారు 79 ఏండ్ల వరకు పనిచేశారని అంటున్నారు. ఇదే సిద్ధాంతం బీజేపీకీ వర్తిస్తుందని, కాబట్టి 75 ఏండ్ల నిబంధన లేదని స్పష్టం చేస్తున్నారు. మొత్తంగా రిటైర్మెంట్ వయసు అటు ఆరెస్సెస్, ఇటు బీజేపీ మధ్య కొత్త వివాదాన్ని తెచ్చిపెట్టిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. **ఆరెస్సెస్, బీజేపీ 'టగ్ ఆఫ్ వార్'** 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు నుంచే బీజేపీ, ఆరెస్సెస్ మధ్య పొసగడం లేదని సంఘ్ వర్గాలు తెలిపాయి. పార్టీని తన గుప్పిట్లోకి తీసుకునేందుకు సంఘ్ ప్రయత్నిస్తున్నదని చెప్తున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలను పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతుందని పేర్కొంటున్నారు. తెలంగాణలో అధ్యక్ష పదవి ఈటల రాజేందర్‌కు ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. చివరికి రామచందర్‌రావును ఎంపిక చేశారు. ఏపీ అధ్యక్ష ఎన్నిక సమయంలోనూ బీజేపీలో అనేక కొత్త పేర్లు బయటికి వచ్చినా, ఆరెస్సెస్‌తో అనుబంధం ఉన్న మాధవ్‌నే ఎంపిక చేశారు. ఇతర రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి.ఇలా మెల్లగా పార్టీని తన గుప్పిట్లోకి తెచ్చుకోవాలని ఆరెస్సెస్ భావిస్తున్నట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. అయితే దీని నిలువరించేందుకు బీజేపీ నేతలు సైతం ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. అందుకే బీజేపీ జాతీయ అధ్యక్షుడి పదవి ఇంకా ఎంపిక కాలేదని చెప్తున్నారు. ఇంతకాలం కుర్చీని ఖాళీగా ఉండటం కూడా ఇదే మొదటిసారి అని చెప్పుకుంటున్నారు. సమయానికి పదవులు మారిపోతుంటాయని, ఈసారి ఇలా జరగలేదంటే రెండు వ్యవస్థల మధ్య ఘర్షణ కొనసాగడానికి ఇదొక నిదర్శనమని వెల్లడిస్తున్నారు.

# ఆడబిడ్డలను ఆగౌరవించడమంటే ఇలాంటి వ్యాఖ్యలే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

లేఖతో పాటు తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలతో కూడిన పెన్ డ్రైవ్ అందజేశారు. చైర్మన్‌కు ఉన్న విచక్షణ అధికారాలను ఉప యోగించి తీన్మార్ మల్లన్న సభ్య త్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న తనపై చే సిన వ్యాఖ్యలను శాసన మండలి ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలోనూ కాల్పు లు జరపలే తెలంగాణ ఉద్యమం ఉ వ్వెత్తున సాగుతోన్న రోజుల్లోనూ పోలీసులు, నాయకుల గన్ మెన్లు ఏ ఒక్క రోజు కాల్పులు జరిపిన దా ఖలాలు లేవని ఎమ్మెల్సీ కవిత అ న్నారు. ఆదివారం మండలి చైర్మన్ ను కలిసి ఫిర్యాదు చేసిన అనంత రం ఆయన నివాసం ఎదుట మీడి యాతో మాట్లాడారు.తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యా ఖ్యలపై నిరసన తెలిపేందుకు జాగృ తి కార్యకర్తలు ఆయన కార్యాల యానికి వెళ్లారని తెలిపారు. వాళ్లు దాడి చేస్తేనే తమ వాళ్లు ప్రతిదాడి చేశారని ఇం తమాత్రానికే గన్ ఫైర్ చేస్తారా అని ప్రశ్నించారు. ఒక ఆడ బిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నా రా అని నిలదీశారు. తాను ఎట్టి ప రిస్థితుల్లోనూ ఊరుకోబోనని తేల్చి చెప్పారు. తాను మామూలు ఆడబి డ్డను కాదు, అగ్గిరవ్వను అని హె చ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి కు టుంబ సభ్యులను సోషల్ మీడి యాలో పోస్ట్ పెట్టారని ఇద్దరు మ హిళా జర్నలిస్టులను అరెస్టు చేశా రని తనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్య లు చేసినా సీఎం ఎందుకు స్పందిం చలేదని ప్రశ్నించారు. తన కుటుంబ సభ్యులపై ఒకతీరు, తెలంగాణ ఆ డబిడ్డనైన తన వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డ వారిపై మరోలా వ్యవహరి స్తారా అని నిలదీశారు. తీన్మార్ మ ల్లన్నపై సీఎం చర్యలు తీసుకోకపో తే ఈ వ్యాఖ్యలు వెనుక ఆయన ఉ న్నారని భావించాల్సి వస్తుందన్నా రు.జాగృతి కార్యకర్తలపై కాల్పులు ఘట నను సీరియస్ గా తీసుకోవాలన్నా రు. సీఎం, డీజీపీ వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాల న్నారు. ఎమ్మెల్సీనైనా తనపై చేసిన వ్యాఖ్యలనే పట్టించుకోకపోతే సా ధారణ మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తాను ఏదాదిన్నరగా బీసీల కోసం ఉద్యమిస్తున్నానని.. ఏ ఒక్క రోజు కూడా తాను తీన్మార్ మల్లన్న ను ఒక్కమాట కూడా అనలేదన్నా రు. అలాంటప్పుడు తనపై అనుచి త వ్యాఖ్యలు చేయాల్సిన అవస రం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయాల్లోకి రావా లంటేనే మహిళలు భయపడే పరి స్థితి ఇలాంటి ఘటనలతో ఉత్పన్న మవుతుందన్నారు. తీన్మార్ మల్ల న్న బీసీ కాబట్టి ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుందని అను కోవడం సరికాదన్నారు.కాల్పుల ఘటన వెనుక ప్రభు త్వమే ఉందిగా% తెలంగాణ జాగృ తి కార్యకర్తల ఘటన వెనుక ప్రభు త్వ హస్తం ఉందని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత ఆరోపించారు. జాగృతి కార్యకర్తలపై కాల్పులు, దాడి, తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా వ్యా ఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చ ర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీ పీ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. ఆది వారం లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ రమణ కుమార్ ను కలిసి ఫి ర్యాదు అందజేశారు. అనంతరం ఎ మ్మెల్సీ కవిత మీడియాతో మాట్లా డుతూ, తనపై అనుచిత వ్యాఖ్య లు చేసిన తీన్మార్ మల్లన్నపై కంప్లైం ట్ చెయ్యడానికి డీజీపీ ఆఫీసుకు వ చ్చానన్నారు. జాగృతి కార్యకర్తలపై తొపాకులతో కాల్పులు జరిపించిం ది తీన్మార్ మల్లన్న నా, లేక ప్రభు త్వమా అనేది తెలియాలన్నారు.సమగ్ర విచారణ చేయాలని డి మాండ్ చేస్తున్నానని తెలిపారు. ఇంత పెద్ద ఘటనపై ఫిర్యాదు చే యడానికి వస్తే డీజీపీ ఆఫీస్ కు రా లేదు అంటే దీని వెనుక ప్రభుత్వమే ఉందన్న అ నుమానం కలుగుతుం దన్నారు. తీన్మార్ మల్లన్న ఆదేశాల తోనే గన్ మెన్ కాల్పులు జరిపా రని, గన్ మెన్లను వెంటనే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.

# కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖుల సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

1978లో ప్రాణం ఖరీదు సినిమాతో సినీరంగ ప్రవేశం చేసారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేసారు. చిరంజీవి, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, ప్రకాష్ రాజ్, ఆర్ నారాయణ మూర్తి, రాజీవ్ కనకాల, వందేమాతరం శ్రీనివాస్, తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాత బండ్ల గణేష్, పరుచూరి వెంకటేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్, నిర్మాత అచ్చిరెడ్డి, శివాజీ రాజా, రావు రమేష్, సీనియర్ నటులు మురళి మోహన్ తదితరులు కోట భౌతిక కాయానికి నివాళులర్పించారు.అలాగే ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, సినీ నటులు పవన్ కళ్యాణ్ కోట భౌతిక కాయానికి నివాళులర్పించి 'ఆయన మరణ వార్త విని బాధ కలిగింది. నాకు చాలా ఇష్టమైన వ్యక్తి కోట శ్రీనివాసరావు. ఏదైనా అభిప్రాయం చెప్పాలంటే నిర్మొహమాటంగా చెప్పేస్తారు. అత్తారింటికి దారేది సినిమాలో ఆయనతో కలిసి నటించాను. ఏమైనా ఇబ్బంది పడుతున్నారా అని అడిగితే చనిపోయేంతవరకు నటిస్తారని చెప్పారు. ఆయన మాటలు నన్ను కదిలించాయి. బాబు మోహన్ తో కలిసి ఎన్నో అద్భుతమైన చిత్రాల్లో ఆయన నటించారు. వారి ఇద్దరి కాంబినేషన్ చాలా బాగుండేది. ఎలాంటి పాత్రనైనా అవలీలగా చేయగల గొప్ప నటులు కోట శ్రీనివాసరావు గారు. ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను' అని అన్నారు. పవన్ తో పాటు దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ కోట భౌతిక కాయానికి నివాళులర్పించారు.

# సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయింది: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చెరగని ముద్ర వేసుకున్న విలక్షణ నటుడు కోటా అని కేసీఆర్ పేర్కొన్నారు. సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేస్తూ.. కోట గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కోట శ్రీనివాసరావు మృతి పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు కూడా సంతాపం ప్రకటించారు. ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తుంచుకునేలా ఉంటాయని హరీశ్ రావు అన్నారు. ఇక సినిమాటోగ్రఫీ శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా కోట శ్రీనివాసరావు మృతి వార్త తల్లడిల్లేలా చేసిందని పేర్కొన్నారు. విలక్షణ పాత్రలతో ప్రేక్షకుల అభిమానాన్ని, ప్రశంసలను పొందారు. నాలుగు దశాబ్దాల సినీ జీవితంలో 750కి పైగా చిత్రాల్లో వివిధ పాత్రలు పోషించి ప్రత్యేక గుర్తింపు పొందారు. పద్మశ్రీ పురస్కారంతో పాటు తొమ్మిది నంది అవార్డులు ఆయన నటనా ప్రతిభకు లభించిన గౌరవాలు అని తలసాని అన్నారు. కోట మృతితో తెలుగు సినీ పరిశ్రమ తీరని లోటుకు లోనైంది. సినీ అభిమానులు, రాజకీయ నేతలు, సహనటులు అందరూ ఆయన ప్రస్థానాన్ని, నటనను, వ్యక్తిత్వాన్ని చాటుతూ నివాళులు అర్పిస్తున్నారు.

# కోట అస్తమయం...

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణాజిల్లా కంకిపాడులో కోటా శ్రీనివాసరావు జ న్మించారు. బాల్యం నుంచి నాటకాలంటే చాలా ఆసక్తి కనబరి చేవారు. 1978లో 'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి అరంగేటం చేశా రు. కోట శ్రీనివాసరావుకు దర్శక నిర్మాత క్రాంతికుమార్ తొలి అవ కాశం ఇచ్చారు. తన నటన, డైలాగ్ డెలివరీతో విశేష గుర్తింపు తె చ్చుకున్నారు. ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా, హాస్యం, విలనిజం, సెంటిమెంట్, పౌరాణిక%&% ఇలా ఏ తరహా పాత్రనైనా తన దైన శైలిలో పండించారు.తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్‌బ్యాంకులో పనిచేశారు. సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు.1990లలో బీజేపీలో చేరిన ఆయన 1999–2004 వరకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేశారు. వృద్ధాప్య సమ స్యల కారణంగా ఇటీవల కాలంలో సినిమాలకు దూరంగా ఉంటు న్నారు.2023లో వచ్చిన 'సువర్ణ సుందరి' ఆయన చివరి చిత్రం. ప్రతిఘటన, గాయం, తీర్పు, లిటిల్ సోల్జర్స్, గణేష్, చిన్నా, ఆ న లుగురు, పెళ్లైన కొత్తలో చిత్రాలకు గాను నంది అవార్డులు అందుకున్నారు.

# రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యుల నామినేట్

(మొదటి పేజీ తరువాయి)

లాయర్ ఉజ్వల్ నిగమ్, సదా నందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామినేట్ చేశారు.నామినేట్ అయిన వారిలో ఉజ్వల్ దేవరావు నికమ్.. 26/11 ముంబై ఉగ్రవాద దాడులతో సహా అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ కేసులను వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్.ఇక సదానందన్ మాస్టే కేరళలో అ ట్టడుగు వర్గాలకు దశాబ్దాలుగా సే వలు అందిస్తున్న సామాజిక కార్యకర్త, విద్యావేత్త. హర్ష్ వర్ధన్ ష్రింగ్లా భారత మాజీ విదేశాంగ కార్యదర్శి, దౌత్యవేత్త. డాక్టర్ మీనాక్షి జైన్ ప్ర ముఖ చరిత్రకారిణి, విద్యావేత్త కా వడం గమనార్హం.

# ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించి రాష్ట్రం తరఫున పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దానం నాగేందర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రాకతో భక్తులను కాసేపు నిలువుచేశారు. భక్తులకు అభివాదం చేసుకుంటూ అమ్మవారిని దర్శించుకొని వెళ్లిపోయిన తరువాత తిరిగి భక్తులు యదావిధిగా అమ్మవారిని దర్శించుకున్నారు.ద

# మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కేస్తాం: తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

ఆమె కుటుంబం హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందని.. తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కొని కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారని ఆయన అన్నారు.హైదరాబాద్‌లో మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. "ఈ తరహా దాడులతో బీసీలను, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మేం చేసే ప్రయత్నం కొంచెం కూడా తగ్గదు. ఇలాంటి వాటికి నేను భయపడను. మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్తాం. రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది. బీసీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి మేం సలహాలు ఇస్తున్నాం. పొరపాట్లు జరిగితే ప్రభుత్వం సరి చేసుకుంటోంది కవితకు ఎందుకు బాధ. కవిత కోసం కేసీఆర్‌ను అడగాలి. కేసీఆర్, కేటీఆర్‌పై ఉన్న కోపం మాపై చూపిస్తామంటే ఎలా? ఇలాంటి దాడులతో ప్రజల్లో చులకన అవుతారు. సహచర ఎమ్మెల్సీపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి" అని అన్నారు.

# బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారు: జగన్




**అమరావతి, జులై 13(తెలుగు వెలుగు):** మహిళలపై దాడి శాడిజానికి పరాకాష్ట అని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. వైఎస్సార్ సిపి నేతలపై వరుస దాడులు చేయించడమే కాదని బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారని అన్నారు. టీడీపీ గూండాల దాడులపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ..బిసి వర్గానికి చెందిన ఉప్పాల హారికపై దాడి చేయిస్తారా? ఇలా చేయడం ఏమన్నా గొప్పనా? అని ప్రశ్నించారు. దీన్ని పరిపాలన అనరు ఏపి సిఎం చంద్రబాబునాయుడు శాడిజం అంటారని అన్నారు.రాజకీయ పార్టీగా తమ కార్యక్రమాలు తాము చేసుకోకూడదా? అని మహిళా నేత కార్యక్రమానికి హాజరు కాకూడదా అని నిలదీశారు. తమ నేతలను ఎందుకు హౌస్ అరెస్ట్ చేయాల్సి వచ్చిందని, కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలోనూ తమరు ఇలాగే చేయిస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలున్నా సొంతింటికి వెళ్లనీయడం లేదని, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ ఇంటిపైనా ప్లాన్ ప్రకారం దాడి చేయించారని, ప్రసన్న కుమార్ రెడ్డి ఎదురు కేసు పెట్టారని తెలియజేశారు. దాడి చేయించిన ఎమ్మెల్యేపై, అనుచరులపై ఎలాంటి చర్యలు లేవు అని విమర్శించారు. ఇది శాడిజం? పైశాచికత్వం కాదా? అని రాజకీయ కక్షలతో దుష్ట సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారనిజగన్ ధ్వజమెత్తారు.

# గూడ్స్ రైలులో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, వెంటనే భారీ ఎత్తున చేరుకొని మంట లను ఆర్పడానికి చాలా కష్టపడుతోంది. మంట లను ఆర్పడానికి 10కి పైగా అగ్నిమాపక యం త్రాలతో మోహరించారు. మంటల కారణంగా అరక్కోణం మీదుగా వచ్చిన సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వివిధ ప్రదేశాలలో నిలిపివేశారు. అలాగే, ఉదయం 5.50 గంటలకు బయలుదేరాల్సిన మైసూర్ వందే భారత్ రైలును చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. ఉదయం 6 గంటలకు బయలుదేరాల్సిన మైసూర్ శతాబ్ది రైలును కూడా నిలిపివేశారు.దీని ప్రకారం చెన్నై సెంట్రల్ నుండి కర్ణాటక, వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లను నిలిపివేశారు. దీనితో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తెల్లవారుజామున రైలులో జరిగిన అగ్ని ప్రమాదం ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపింది. ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఘనంగా బోనాల ఉత్సవాలు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 13 జలపల్లి:**మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపల్ కార్పొరేషన్ శ్రీరామ కాలనీలో అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు జరుగుతూనయి. శ్రీరామ కాలనీ పోచమ్మ ముఖ్య దేవాలయంలో అమ్మవారు పూల అలంకరణలో భక్తులకు దర్శనమిస్తునది. దేవాలయాన్ని రకరకాల పూలతో అలంకరణ చేశారు దేవల కమిటీ సభ్యులు. దేవాలయానికి రకరకాల పూలను బహుకరించారు గణపతి చించోలే. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు గణపతి చించోలే. ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు చేస్తూ, శ్రీరామ కాలనీ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని దేవాలయం కమిటీ తరఫున పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు ఆలయ కమిటీ సభ్యులు. ఆలయ కమిటీ ఏర్పడిన తర్వాత శ్రీరామ కాలనీ పోచమ్మ దేవాలయం ఎంతగానో అభివృద్ధి చెందింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజేతలకు నగదు ట్రోఫీ అందజేసిన ఎమ్మెల్యే "నల్లమిల్లి "



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి), రాజమహేంద్రవరం):**ఎన్ఏఎంఓ టెస్ట్ క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన సి ఎస్ కె జట్టుకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నగదు, ట్రోఫీ అందజేశారు. ఆదివారం రాజమహేంద్రవరం జిల్లా బిజెపి కార్యాలయంలో భారత్ రైసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ ఏ ఎం ఓ టెస్ట్ క్రికెట్ టోర్నమెంట్లో విజేతలగా నిలిచిన సీఎస్కే జట్టుకు నగదు, ట్రోఫీ ఎమ్మెల్యే నల్లమిల్లి చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్‌లో ధక్కన్ టీ పాయింట్‌ను ప్రారంభించిన థౌస్టింగ్ నాయక్‌ను అభినందించిన శ్రీవర్ధన్ రెడ్డి..



షాద్ నగర్ పట్టణంలో ఇటీవల కాలంలో ధక్కన్ టీ పాయింట్ ను ప్రారంభించిన థౌస్టింగ్ నాయక్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు,అందే బాబయ్యలు అభినందించడం జరిగింది.ఈ ఇందులో భాగంగా స్వయం కృషి తో తాను జీవిస్తూ అదేవిధంగా నలుగురికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.




ఈ నెల 21వ తేదీన సికింద్రాబాద్ బోయిన్పల్లి లో జరిగే దగడ్ సాయి గారి పల్లారం వండి %ం% బోనాల పండుగాకు ముఖ్య అతిథిగా ఎంపీపీ శివశంకర్ గౌడ్ గారిని రావాలని ఆహ్వానించిన దగడ్ సాయి గారు మరియు వల్ల బృందం.

# కృష్ణభక్తితోనే దైవానుగ్రహం



**జహీరాబాద్,తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 13:** కృష్ణ భక్తి రసభావనలో లీనమై అనునిత్యం హరినామ స్మరణ చేయడం ద్వారా దైవానుగ్రహం లభిస్తుందని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ విభిషణ్ ప్రభు వెల్లడించారు. పట్టణం లోని శ్రీరాం మొహల్లా లో స్థానిక హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 163 వ నగర సంకీర్తన ఆదివారం నాడు జరిగింది. అనంతరం శ్రీరాం మందిరంలో ఏర్పాటు చేసిన సత్సంగ సభలో పాల్గొని ఆయన హితోపదేశం చేశారు. సర్వ కాల సర్వావస్థలయందు భగవంతుడు భక్తుల చెంతనే ఉంటాడని, అయితే భక్తులు భగవంతుడిని మనః స్ఫూర్తిగా కొలవాలని సూచించారు. ప్రతి క్రీడలోనూ గెలుపు ఓటములు ఉంటాయని ఒక్క భక్తి విషయంలో మాత్రం విజయమే ఉంటుందని సెలవిచ్చారు. భక్తుడు తన సర్వస్వాన్ని కృష్ణ భగవానుడికి అర్పించిన తరువాత ఓటమి ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. శ్రీల ప్రభుపాదుల వారు సూచించిన భక్తి మార్గంలో భక్తులు అనుసరించాలని సూచించారు. జిల్లాలో మరెక్కడా లేనివిధంగా జహీరాబాద్ లో హరేకృష్ణ మూమెంట్ చేస్తున్న సంకీర్తన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయమని కితాబు ఇచ్చారు. గత 163 వారాలుగా అప్రతిహతంగా కొనసాగుతున్న నగర సంకీర్తనలో ప్రతి వారం భక్తుల సంఖ్య పెరిగిపోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తపరుస్తూ సంకీర్తన కు ఇంత పెద్ద ఎత్తున ఆదరణను నోచుకోవడం మదావహమని కీర్తించారు.గత ఏడాది జరిపిన రాధాగోవింద రథయాత్ర తో పాటు ఇటీవల జరిగిన జగన్నాథ్ రథయాత్ర విజయవంతం కావడం పట్ల ఆయన భక్తులను అభినందించారు. అంతకుముందు పట్టణంలోని ఆర్యనగర్ ప్రాంతంలో శ్రీ కృష్ణ కీర్తనలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు.ఇదిలా ఉండగా మండలంలోని హుగ్గెల్లి గ్రామంలోనూ 128 వ పల్లె సంకీర్తన అత్యంత వైభవంగా కొనసాగింది. గ్రామస్తులతో పాటు చిన్నారులు హరేకృష్ణ మంత్ర ఉచ్చారణతో గ్రామంలోని వీధులను కలియ తిరుగుతూ శోభాయాత్ర జరిపారు. పిమ్మట ఆంజనేయ స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక సభను నిర్వహించి భగవద్గీత శ్లోకాలను వాటి తాత్పర్యాలను వివరించారు. ఆద్యంతం కృష్ణ భక్తి భావనలో మునిగిపోవడంతో హుగ్గెల్లి గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉజ్జాయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు





**సికింద్రాబాద్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్ )జూలై 13** మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉజ్జాయిని మహంకాళి అమ్మవారి ని దర్శించుకున్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆయన సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జాయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయన కు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పరిసరాలలో కలియతిరుగుతూ భక్తులను ఆప్యాయంగా పలకరించి ఏర్పాట్లపై ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భక్తులు ఇబ్బందులకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్ లో నిల్చున్న భక్తులకు వాటర్ బాటిల్స్ ను ఆయన పంపిణీ చేశారు.

## షాద్ నగర్ పట్టణం ఈశ్వర్ కాలనీలో అంగరంగ వైభవంగా వరాల పోచమ్మ తల్లి బోనాలు..

● పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య..



**షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణం ఈశ్వర్ కాలనీ లో అంగరంగ వైభవంగా జరిగిన వరాల పోచమ్మ తల్లి బోనాల వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు,అందే బాబయ్యలు పాల్గొని,అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం మురళి,ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేడిగ పెంటయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ పండుగలలో ప్రత్యేక మైన పండుగ బోనాలు అని అన్నారు. హిందు ధర్మ రక్షణ కోసం యువత పాటు పడాలని సూచించారు.అమ్మవారి ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో శ్రీశైలం, భాస్కర్, మోహన్



# శంకర్పల్లి మండల బీసీ అధ్యక్షునిగా మన్నే వెంకటేష్ ముదిరాజ్ ఎన్నిక



**తెలుగు వెలుగు :** శంకర్పల్లి మండలంలో నూతన బిసి సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికజాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా,చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు బి. వెంకటయ్య సమక్షంలో జరిగింది.శంకర్పల్లి మండలానికి నూతన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మన్నే వెంకటేష్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు : వడ్ల నర్సింహాచారి, మండల ప్రధాన కార్యదర్శిగా: మంగలి సంపత్ కుమార్, అధికారికంగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఇది బీసీ సంఘానికి మరియు శంకర్పల్లి మండలానికి ఒక గొప్ప ఘనత.ఇలాంటి నూతన నాయకత్వంతో బీసీ వర్గ అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుంది.అభినందనలు తెలియజేస్తూ, విజయం మార్గంలో ముందుకుసాగాలని ఆకాంక్షిస్తున్నాం అని ఆయన అన్నారు

## రెడ్ బుక్ రాజ్యాంగం అమలుతో విధ్వంసం: మాజీ ఎమ్మెల్యే "సత్తి "



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** రెడ్ బుక్ రాజ్యాంగం అమలుతో రాష్ట్రంలో విధ్వంసం కొనసాగుతుందని,అదే విధంగా ఇచ్చిన హామీలు ఎగ్గొట్టడం చంద్రబాబు నైజమని మొత్తంగా కూటమి ఏడాది పాలన మోసాల మయమని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. ఆదివారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమం పై రంగంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఈలకొలనులో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే "సత్తి" మాట్లాడుతూ ఎన్నికల ముందు అబద్ధపు ప్రచారం చేసి ప్రజలను మోసం చేశారని అంతేకాకుండా బాండ్లు ఇచ్చి, ప్రజలను ప్రలోభ పెట్టి ఓట్లు దండుకున్నారని ధ్వజమెత్తారు. ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఏమయ్యాయని వైఎస్ఆర్సిపి కో ఆర్డినేటర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రశ్నించారు. అభివృద్ధి,సంక్షేమని విస్మరించి సుపరిపాలన అంటూ సంబరాలు దేనికో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు మోసాలు ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలు మోసపోయిన విధానాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా వివరిద్దామని మాజీ ఎమ్మెల్యే సత్తి పిలుపునిచ్చారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ఓటమి పాలనలో జరుగుతున్న అన్యాయాలు,అరాచకాలు, దౌర్జన్యాలు ప్రజలకు వివరించి అదేవిధంగా గత వైసిపి పాలనలో జరిగిన సంక్షేమ అభివృద్ధి ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రంగంపేట మండలం పార్టీ నేతలు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నపై దాడి సరికాదు


● షాద్ నగర్ అసెంబ్లీ బిసిసేన ఇంచార్జ్ కత్తి చంద్రశేఖరప్ప



**షాద్ నగర్ :** బీసీల ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ మల్లన్న పై దాడి సమంజసనీయం కాదని షాద్ నగర్ అసెంబ్లీ బిసిసేన ఇంచార్జ్ కత్తి చంద్రశేఖరప్ప ఖండించారు. ఎమ్మెల్సీ మల్లన్న పై హత్యాయత్నం చేయడాన్ని బిసి సేన తరుపున తీవ్రంగా తప్పుపడుతున్నామని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతి సరికాదని బిఆర్ఎస్ నాయకుల విచ్చలవిడి తనానికి పగ్గాలు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కత్తి చంద్ర శేఖరప్ప డిమాండ్ చేశారు. మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జూనియర్స్ కార్యాలయం పై దాడి సమంజసం కాదని అన్నారు. గతంలో కూడా మహా టీవీ ఛానల్ పై దాడి చేశారని ఏబీఎన్ ఆంధ్రజ్యోతిని కూడా బెదిరించాలని దాడులు చేస్తామని హెచ్చరించి మరి ఇలాంటి అరాచకాలు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కవితపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. క్యూ న్యూస్ కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్లకు వేములనర్వలో ఇంటి స్థలాల పంపిణీ

● ముఖ్య అతిథులుగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు ఆలీ




తెలుగు సినీ ఆర్ట్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేశంపేట మండలం, వేములనర్వ గ్రామ శివారులో సినీ ఆర్ట్ డైరెక్టర్లకు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేశంపేట మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు ఆలీ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. సినీ రంగంలో కళాకారుల కృషి, ప్రతిభ ఎనలేనివని కొనియాడారు. వారికి ఇంటి స్థలాలు లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు ఆలీతో పాటు పలువురు సినీ డైరెక్టర్లు, నటులు పాల్గొన్నారు. ఈ స్థలాల పంపిణీతో ఆర్ట్ డైరెక్టర్ల దీర్ఘకాలిక స్వప్నం నెరవేరిందని, ఇది వారి కుటుంబాలకు భద్రతను చేకూరుస్తుందని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు..

# ఎమ్మెల్సీ మల్లన్నపై హత్యాయత్నం దారుణం

- ఎమ్మెల్సీ కవితపై కేసు నమోదు చేయండి
- కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయండి
- బీసీ సమాజ్ రాష్ట్ర నాయకులు టీజీ శ్రీనివాస్ డిమాండ్



బిసి నినాదమే ప్రధానంగా భావిస్తూ మీడియా రంగంలో కూడా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొంది నిస్సహాయులకు అండగా నిలబడ్డ క్యూ న్యూస్ చానల్ అధినేత, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ మల్లన్న పై హత్యాయత్నం దారుణమని బీసీ సమాజ్ రాష్ట్ర నాయకులు బీసీ జేఏసీ నేత టీజీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీలు మల్లన్న, కవిత మధ్య జరిగిన బిసి సంబరాల వివాదం చివరకు ఎమ్మెల్సీ మల్లన్న హత్యాయత్నానికి దారి తీయించిందని టీజీ శ్రీనివాస్ ఘాటుగా ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఒక క్రిమినల్ బుద్ధులతో ముందుకు వెళ్లడం మంచి పద్ధతి కాదని, తీహార్ జైలులో నేరాలు వంటబట్టాయా అని ఆయన తీవ్రంగా అనుమానాలు వ్యక్తం చేస్తూ విమర్శించారు. జరిగిన దాడిని సమర్థించుకోవడం ప్రజాస్వామ్యబద్ధంగా సరికాదని ఆయన సూచించారు. మల్లన్న చేసిన ఆరోపణలు విమర్శలు వ్యాఖ్యలపై అభ్యంతరాలు ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని లేదా మాటకు మాట సమాధానం కౌంటర్ ఇవ్వవచ్చని అది సాధ్యపడకపోతే చట్టపరంగా న్యాయపోరాటం కూడా చేయవచ్చా అని కానీ ఇలాంటి దాడులతో ఏ సంకేతాలు ఇవ్వాలని బిఆర్ఎస్ చూస్తుందని ఆయన ప్రశ్నించారు. మల్లన్న క్యూ న్యూస్ కార్యాలయంలో ఆయనపై హత్యాయత్నానికి పాల్పడిన జాగృతి కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా కవితను చేర్చాలని ఆమెపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలపై దాడులు చేసి తెలంగాణలో దర్జాగా తిరుగుతాం అంటే ఎవరు చూస్తూ ఊరుకోరని కవితకు బీసీ సమాజ్ గట్టి గుణపాఠం నేర్పుతోందని హెచ్చరించారు..

# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

- ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ ప్రారంభోత్సవం
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి




ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే వ్యాయామాని వారి యొక్క దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని,వ్యాయామంతో ఆరోగ్యాని మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం మహబూబ్ నగర్ రోడ్డులో గుండు మహేష్,ఉదయ్ లు ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై ఆల్ఫా జిమ్ ప్రారంభహొత్సవంలో పాల్గొని ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ యాజమాన్యాని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సుధీర్,మధు మరియు యాజమాన్యంతో పాటు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ మేళాను నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలి...

- టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ ఈ ఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఉద్యోగ మేళాను నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.ఆదివారం సనాతన ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువజన విభాగం వారు యువ ధ్వని 2025 ఉద్యోగ మేళా హైటెక్ సిటీ లోని సైబర్ గార్డెన్స్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. 40 కంపనీల ప్రతినిధులు స్టాల్స్ ను ఏర్పాటు చేసారు. ఈ ఉద్యోగ మేళాకు దాదాపు 1500 మంది నిరుద్యోగులు హాజరైనారు, అన్ని స్టాల్స్ ను పరిశీలించి వివిధ కంపనీల ప్రతినిధులతో మాట్లాడి, ప్రోత్సహించి కొంతమందికి ఉద్యోగాలలో అవకాశం వచ్చినవారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమమంలో సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, యువ ధ్వని ప్రతినిధులు శ్రీమతి యామిని కాళీమాత, చంద్ర కాళీమాత, పవన్ తివారి, సత్య రాయప్రోలు, చంద్ర మౌళి, ప్రసన్న హరి, శరన్ కందాల, సభ్యులు, యువజన విభాగం, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మీది అబద్ధాల కాంగ్రెస్..

- మాది అద్భుతాల బీఆర్ఎస్
- కెసిఆర్ ను తిట్టే అర్హత మీకు లేదు..
- తెలంగాణ ముద్దుబిడ్డ కవితక్క..
- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, జాగృతి నేత ఉమాదేవి




అబద్దాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మీది.. అధికారంలో ఉన్న పదేళ్లలో అద్భుతాలు సృష్టించిన చరిత్ర కేసీఆర్ ది.. మీరా మా గురించి మాట్లాడేది.. మరోసారి మా కెసిఆర్ గురించి మాట్లాడితే ఊరుకునేది లేదు.. అంటూ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, జాగృతి నేత ఉమాదేవి విరుచుకుపడ్డారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ మహిళా నాయకులు తాండ్ర విశాల తదితరులు చేసిన విమర్శలపై ఆమె స్పందిస్తూ కెసిఆర్ బీసీలకు చేయలేదు అంటున్న నాయకులు కేసీఆర్ కిట్లు బీలకు వర్తించలేదా, కళ్యాణ లక్ష్మి చెక్కులు బీసీలకు రాలేదా.. రైతుబంధు పడలేదా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆసుపత్రుల్లో ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగ పిల్లలు పుడితే 12 వేల చొప్పున ఇచ్చిన మొత్తం బీసీలకు అందలేదా చెప్పాలన్నారు. కెసిఆర్ బీసీలకు 62 శాతం రిజర్వేషన్ కోసం ప్రయత్నిస్తే వారికి 50 శాతం కంటే ఎక్కువ అవసరం లేదని సుప్రీంకోర్టు వరకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అప్పటి కాంగ్రెస్ నాయకులు స్వప్న రెడ్డి, సర్పంచ్ సంగం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి దీనిని అడ్డుకోలేదా.. అని ప్రశ్నించారు. మహిళలకు, ఒంటరి మహిళలకు అత్యధిక పెన్షన్లు కెసిఆర్ హయాంలోనే వచ్చాయని, కెసిఆర్ పథకాలు అన్నిటిని కాపీ కొట్టి ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులవి నోరు తెరిస్తే అబద్దాలేన ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పుడు బీసీల రిజర్వేషన్లు అడ్డుకొని ఇప్పుడు 42 శాతం ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా జడ్పిటిసి తాండా విశాల, ఫరూక్ నగర్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులకు తెలంగాణ ముద్దుబిడ్డ కవితపై మాట్లాడే హక్కు లేదని స్పష్టం చేశారు.

# ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా మొండామార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో అమ్మవారి పూజలు



**సికింద్రాబాద్(తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) జులై 13, :** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరను పురస్కరించుకొని మొండామార్కెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కొంతం దీపిక ప్రత్యేకంగా అమ్మవారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్టిపిసి తెలంగాణ మీడియా చైర్మన్ మరియు, మీడియా డైరెక్టర్ మున్నూరు చందు, సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు , తో పాటు వివిధ రాజకీయ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులంతా హర్షాతిరేకాలతో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ దీపిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా ప్రసాదంగా భోజనాన్ని స్వీకరించి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు పలువురు నాయకులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉద్యోగ మేళాను నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలి...

- టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ ఈ ఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఉద్యోగ మేళాను నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.ఆదివారం సనాతన ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువజన విభాగం వారు యువ ధ్వని 2025 ఉద్యోగ మేళా హైటెక్ సిటీ లోని సైబర్ గార్డెన్స్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. 40 కంపనీల ప్రతినిధులు స్టాల్స్ ను ఏర్పాటు చేసారు. ఈ ఉద్యోగ మేళాకు దాదాపు 1500 మంది నిరుద్యోగులు హాజరైనారు, అన్ని స్టాల్స్ ను పరిశీలించి వివిధ కంపనీల ప్రతినిధులతో మాట్లాడి, ప్రోత్సహించి కొంతమందికి ఉద్యోగాలలో అవకాశం వచ్చినవారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమమంలో సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, యువ ధ్వని ప్రతినిధులు శ్రీమతి యామిని కాళీమాత, చంద్ర కాళీమాత, పవన్ తివారి, సత్య రాయప్రోలు, చంద్ర మౌళి, ప్రసన్న హరి, శరన్ కందాల, సభ్యులు, యువజన విభాగం, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దూరం...

- సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన, హైదర్ నగర్లో కల్లు తాగి మృతి చెందిన బాధితులకు సంతాప సూచకంగా సంతాపం తెలియజేస్తూ నిర్ణయం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన, హైదర్ నగర్ లో కల్లు తాగి మృతి చెందిన బాధితులకు సంతాపసూచకంగా ఈనెల 15న జరగాల్సిన జన్మదిన వేడుకలకు ఈసారి దూరంగా ఉంటున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 15వ తేదీన తాను జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదని బండి రమేష్ ప్రకటించారు. ఇటీవల ఐ డి ఏ పాశమైలారం పారిశ్రామిక వాడలో సిగాచి పరిశ్రమలో భారీ రియాక్టర్ పేలిన సందర్భంగా జరిగిన పేలుడు ఘటనలో 52మంది, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ లో కల్లు తాగి 9 మంది మరణించిన నేపథ్యంలో తన జన్మదిన వేడుకలు జరుపుకోవడం లేదన్నారు. ఆయా మృతులకు కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు బండి రమేష్ తెలిపారు.

# మరుపురావు కాలేజీ రోజులు

- ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



షాద్ నగర్ పట్టణంలోని బిఏఎం డిగ్రీ కాలేజీ 2014- 17 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాగులపల్లి లోని స్వదేశీ రిసార్ట్స్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. దాదాపు 8 సంవత్సరాల తరువాత ఒకరికి ఒకరు కలుసుకొని తమ పాత జ్ఞాపకాలు, కాలేజీ లైఫ్ ని గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. తమ అధ్యాపకులు బృందం ని ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు నాగరాజు, వెంకటయ్య, రాజయ్య, పాషా, మచ్చేందర్, వాజీద్, పాల్గొన్నారు.. నిర్వాహకులు మహేష్, గణేష్, నరేష్, బాలు, నరేందర్, నరేష్, చంద్ర శేఖర్, శంకర్, యశ్వంత్, రాధికా, మౌనిక, సువర్ణ, ఉమా, కృష్ణవేణి మిగతా మిత్ర బృందం పాల్గొన్నారు.

# ఆల్ఫాఫిట్నెస్ సెంటర్ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

- హాజరైన మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి



షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ కోత్తూర్ మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిట్నెస్ ఉంటేనే శారీరకంగా, దృఢంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరికి ఫిట్నెస్ ఎంతో అవసరమని అన్నారు. ఫిట్నెస్ వల్ల శారీరక బలమే కాకుండా మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు అన్నారు. ట్రైనర్ ఆధ్వర్యంలో కాసేపు మాజీ ఎమ్మెల్యే ఫిట్నెస్ సాధన చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వ%శీ%, రాజేందర్ రెడ్డి, మురళీమోహన్(అప్పి)మాజీ జడ్పీటీసీ సాయి కృష్ణ, శేఖర్ గౌడ్,లక్షన్ తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి నాయకుడు రణధీర్ గౌడ్ తండ్రి గారిని పరామర్శించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య..




అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన బిజెపి కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు రణధీర్ గౌడ్ తండ్రి గారు యాదయ్యని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు,అందే బాబయ్యలు పరామర్శించి, మనోధైర్యం ఇచ్చారు.వారితో పాటు అముడాపురం నర్సింహా, మల్చలం మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మహంకాళి నగర్లో బోనాల పండుగ...

- తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న జిల్లా గణేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాలినగర్ భోనాల జాతర సందర్భంగా ఆశానగర్ దాతి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఉరేగింలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాగరాజు ఎడుపాయల శ్రీను సూరిబాబు సంగారెడ్డి శ్రీనివాస్ మహేష్ వెంకటకృష్ణ సత్యనారాయణ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో అసలు “శాంతిభద్రతల” సంగతేంటి..?

● దాడులతోనే మీ సమాధానమా..? ● మల్లన్న వర్సెస్ కవితల అంశంపై బీసీ సేన స్పందన ● పొలిటికల్ డ్రామాలతో ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారు..? ● తెలంగాణలో దాడుల సంస్కృతి సరికాదు..

● అదేవిధంగా మహిళలపై మాట్లాడేటప్పుడు నోరు జారవదు ● బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ యాదవ్ ● తెలంగాణలో మెరుపు దాడులపై అసంతృప్తి ● ఎవరు తప్పు చేసిన ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్

తెలంగాణ రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా..? ఉంటే ఇలాంటి పొలిటికల్ గ్రామాలతో అరాచకాలు సృష్టిస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని..? తెలంగాణలో ఇలాంటి విష సంస్కృతి మంచిది కాదని బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను) ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇటీవల కాలంలో బిఆర్ఎస్ ఆ తర్వాత జాగృతి తరఫున జరుగుతున్న దాడులపై ఆయన తీవ్రంగా స్పందించారు. బీసీ నినాదాన్ని గట్టిగా వినిపిస్తున్న క్యూ న్యూస్ అధినేత ఎమ్మెల్సీ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడులు అదేవిధంగా హత్యాయత్నం మట్టి సంఘటనలు సభ్య సమాజానికి తలదించుకునేలా ఉంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ మల్లన్న కూడా మహిళలపై మాట్లాడేటప్పుడు ఆచితూచి చూడాలని ఒకరి మనోభావాలను దెబ్బతీసే విధంగా మన వ్యాఖ్యలు ఉండకూడదని మల్లన్నకు కూడా సదర్ శ్రీను హితవు పలికారు. ఎదుటివారి ప్రసంగాలపై తమకు ఏవైనా ఆక్షేపణలు ఉంటే కవిత ఇలా దాడులను ప్రోత్సహించకుండా న్యాయపోరాటం చేసి ఉంటే బాగుండేదని లేదా ప్రజాక్షేత్రంలో పోరాటానికి దిగితే ఒక ఆడబిడ్డకు జరగాల్సిన న్యాయం జరుగుతుందని ఆయన కవితకు సూచించారు. కవిత మల్లన్నల మధ్య జరుగుతున్న రాజకీయ యుద్ధంలో దాడులు అనేవి సమంజసం కాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవలే మహా టీవీ ఛానల్ పై బిఆర్ఎస్ నాయకులు చేసిన దాడులు ఎంతో సంచలనం రేకెత్తించాయని అదే సమయంలో మళ్లీ క్యూ న్యూస్ కార్యాలయం పై ఎమ్మెల్సీ మల్లన్న పై జరుగుతున్న దాడుల అంశంపై కూడా బీసీ సేన తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అదేవిధంగా ఏబీఎన్ ఛానల్ పై కూడా బెదిరింపులు దాడులకు కుట్రలు జరుగుతున్నాయి అన్న అంశాన్ని కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. బీసీ నినాదం పై ఎవరు పోరాడడానికి వచ్చిన తాము స్వాగతిస్తామని అయితే బీసీ నినాదాన్ని రాజకీయంగా వాడుకుని ఇలా దాడులు ప్రసంగాలు వ్యక్తిగత మనోభావాలు దెబ్బ తినే విధంగా బీసీలను వాడుకోకూడదని సదర్ శ్రీనివాస్ యాదవ్ హితబోధ చేశారు. బిసి సేన ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తుందని ముఖ్యంగా తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి ఎవరు తప్పు చేసిన అది మనవారైనా పరవారైనా చూడకుండా వెంటనే చర్యలు తీసుకుంటే ఇలాంటి దాడులు ఆగుతాయని లేకపోతే రాష్ట్రం రాజకీయ సుడిగుండంలో చికి రమణ కాస్టంలో మారుతుందని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. కవిత మల్లన్న అంశంలో ఎవరి తప్పు ఉన్న విచారణ జరిపి చర్య తీసుకోవాలని ఇలాంటి దాడులు జరగకుండా అరికట్టాలని సదర్ శ్రీనివాస్ బీసీ సేన తరపున పేర్కొన్నారు.

# నువ్వెంత.. నీ బ్రతుకెంత..!?

● “బీసీ రిజర్వేషన్” బ్రాండ్ అంబాసిడర్ సీఎం రేవంత్ రెడ్డి ● కల్వకుంట్ల కవితపై మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల ఆగ్రహం.. ● కవితక్కా.. మీ ఖేల్ ఖతం.. టిఆర్ఎస్ దుఖ్నం బంద్.. ● ఇంకా ఎందుకు ఈ పనికిమాలిన ప్రగల్బాలు.. ● అసలు నీ పార్టీలో నువ్వేమిటో తెలుసుకో.. ● సీఎం రేవంత్ రెడ్డిని అనే స్థాయి నీది కాదు.. ● బీఆర్ఎస్ తోనే ప్రజలకు కష్టాలు.. ● నీ సొంత పార్టీ వాళ్లే నిన్ను పట్టించుకోవడం లేదు.. ● కేశంపేట మండలం మీడియా సమావేశంలో మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి ఫైర్

కవితక్కా.. ఎందుకు అనవసరంగా ఆరాట పడతావు.. నీ ఖేల్ ఖతం.. సొంత పార్టీలోనే నీకు దిక్కులేదు.. బీఆర్ఎస్ దుఖ్నం బంద్.. ప్రజల్లోని ఆ పార్టీకి మద్దతు లేదు.. 42% బిసి రిజర్వేషన్లకు బ్రాండ్ అంబాసిడర్ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



సీఎంను విమర్శించే స్థాయి నీకు లేదు.. ఇకనైనా ప్రగల్భాలు మానుకో.. అసలు నీ పార్టీలో నువ్వు ఏమిటో తెలుసుకో.. అంటూ కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై విరుచుకుపడ్డారు. ఆదివారం కేశంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నాలుగేళ్ల పాటు తెలంగాణ జాగృతి పేరుతో హడావిడి చేసిన కవిత ఆ తర్వాత ఎందుకు చల్లబడ్డారు.. తమ కార్యక్రమాలను ఎందుకు కొనసాగించలేకపోయారు.. ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వచ్చాక మీ జాగృతి అక్రమాలు భరించలేక జనం జాగ్రత్తమయ్యారని ఫలితంగా బీఆర్ఎస్ ఫెయిల్ మార్కులతో ఇంటి పాట పట్టిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అయితే సున్నా మార్కులే వచ్చాయని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సున్నా మార్కులే పునరావృతం అవుతాయని ఆమె జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఖేల్ ఖతం.. దుక్నం బంద్ అవుతుందన్నారు. కవితక్క కాంగ్రెస్ మీద పనికిమాలిన ఆరోపణలు చేయడం మానేసి తమ పార్టీలో ఉన్న దయ్యాల మీద దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గాని పూర్తి సమయాన్ని కేటాయించి సెలవు కూడా లేకుండా ప్రజల కోసమే పని చేస్తున్నారని పేర్కొన్నారు. కవితక్క ఎలాంటి టెన్షన్ తీసుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ ప్రజలు అభయహస్తం చేతిలో చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గానికి వచ్చిన కవితక్కను తన పార్టీలోనే పలకరించే దిక్కు లేదని, ముందు ఇంట గెలిచి రచ్చ గెలవాలని హితువు చెప్పారు. మైక్ ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడే కవితక్క బీసీ రిజర్వేషన్లను కూడా తన ఖాతాలో వేసుకోవడం హాస్యాస్పదమన్నారు. బీసీ రిజర్వేషన్లకు బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆమె స్పష్టం చేశారు. ఇది ప్రజల పాలన.. మీ గడీల పాలన కాదు.. రేవంత్ రెడ్డి అంటే ఫార్మ్ హౌస్ లో కూర్చుని కేసీఆర్ లా పనిచేసే వ్యక్తి కాదు.. నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి.. ఇకనైనా ఇలాంటి ఉత్తర ప్రసంగాలు మానుకోవాలని కవితకు తాండ్ర విశాల సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అనసూయ తదితర మహిళా కార్యకర్తలు నాయకురాలు పాల్గొన్నారు.

# లిక్కర్ రాణీ.. నువ్వా మాట్లాడుతున్నావా..

● షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నాగమణి ఆగ్రహం ● పదేళ్లలో మీ అయ్య చేసింది ఏమిటి..? ● మహిళలకు ఉచిత బస్సు ఇస్తే నేరమా..? ● ఒక మహిళవై ఇలాగేనా మాట్లాడేది..? ● బీసీ రిజర్వేషన్లు ఖాతాలో వేసుకోవడానికి సిగ్గుండాలి.. ● సీఎంను విమర్శించే స్థాయి నీకు లేదు.. ● ముందు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో చెప్పు.. ● నీవల్ల మహిళా లోకానికే తలవొంపులు.. ● కల్వకుంట్ల కవిత పై షాద్ నగర్ కాంగ్రెస్ మహిళా నేతల ధ్వజం ● బిఆర్ఎస్ నాయకులు నిన్ను బహిష్కరించినా సోయి లేదా..?

లిక్కర్ రాణిగా మహిళా లోకానికి తల వంపులు తెచ్చావు.. ఉన్న పార్టీలో కూడా చులకనయ్యావు.. మహిళల పరువు తీసిన నువ్వు మహిళా సాధికారికత గురించి మాట్లాడతావా.. బీసీ రిజర్వేషన్లను నీ ఖాతాలో వేసుకుంటావా.. ఉచిత బస్సును చులకన చేస్తావా.. అసలు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో చెప్పు.. నీ స్థాయి ఏమిటి.. నువ్వు షాద్ నగర్ వస్తే మీ బిఆర్ఎస్ నాయకులు కూడా నిన్ను బహిష్కరించినా సోయి లేదా..నువ్వు మా ముఖ్యమంత్రిని విమర్శిస్తావా..? ఖబర్దార్.. అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు నాగమణి, వజ్రమ్మ, చంద్రకళ కల్వకుంట్ల కవితపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కేశంపేట మండలం కాకునూరులో ప్రసంగించిన నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్లు మీ నాన్న అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజైనా మహిళల గురించి మాట్లాడావా.. మీ నాన్న మహిళలకు మంత్రి పదవి కూడా ఇవ్వనప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలు తీసుకొస్తున్నారని, రాజకీయంగా కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని అలాంటి ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి కవితకు లేదని స్పష్టం చేశారు. మహిళల కోసం ముఖ్యమంత్రి ఉచిత బస్సును ప్రవేశపెడితే మగవారికి మద్దతు ఇస్తూ వాళ్లు నిలబడి ప్రయాణిస్తున్నారంటూ కామెంట్ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళల పథకాన్ని విమర్శించే నువ్వు మహిళవు ఎలా అవుతావని ప్రశ్నించారు. మహిళల కోసం రూ. 500కే సిలిండర్, మహిళలకు ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ముఖ్యమంత్రి ఘనత కాదా..? కెసిఆర్ ఒక్క రోజు అయిన మహిళల గురించి పట్టించుకున్నారా..? దమ్ముంటే సమాధానం చెప్పాలనీ సవాల్ విసిరారు. మహిళల కోసం పెట్రోల్ బంకుల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు కవిత కళ్ళకు కనిపించలేదా.. అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 24 గంటల పాటు ప్రజల కోసమే పనిచేస్తున్నారని, ప్రతి పథకాన్ని మహిళల కోసమే చేపడుతున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ లా ఫామ్ హౌస్ లో పడుకోలేదని ఎద్దేవా చేశారు. బీసీలను అన్ని రంగాలలో ముందుకు తీసుకురావాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి కులగణన చేపట్టి రిజర్వేషన్లు తీసుకువస్తే అది తన ఘనత అని చెప్పుకునేందుకు కవితకు సిగ్గుండాలని ఆగ్రహించారు. ఇంకోసారి ముఖ్యమంత్రిపై పిచ్చి మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. తగుదునమ్మా అంటూ ఎగేసుకు తిరుగుతున్న నువ్వు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని, పిచ్చి చేష్టలు మానుకోవాలని జైల్లో చిప్పకూడు తిన్న బుద్ధి రాలేదని నాగమణి ఘాటుగా స్పందించారు..



## తీన్మార్ మల్లన్న పై దాడి హేమమైన చర్య

- శంకర్ పల్లి జన్వాడ మాజీ సర్పంచ్ ఐలయ్య



**తెలుగు వెలుగు** ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక బీసీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ( నవీన్ కుమార్) క్యూ న్యూస్ ఆఫీస్ పై తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేయడం దారుణమని అన్నారు, జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత కావాలనే కీ న్యూస్ ఆఫీస్ పై తీన్మార్ మల్లన్న పై దాడి చేయించి మళ్లీ తీన్మార్ మల్లన్న పై కేసు పెట్టడం ఏంటని విమర్శించారు, వెంటనే పోలీసులు తీన్మార్ మల్లన్న పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే బీసీ లందరూ ఒకటై జాగృతి కార్యకర్తలను ఎక్కడ తిరగనివ్వమని అన్నారు, ఈ కార్యక్రమంలో జన్వాడ మాజీ సర్పంచ్ ఐలయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు

## శంకర్‌పల్లిలో ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య






**తెలుగు వెలుగు** శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఆదివారం ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ ను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా హీరో ఆది సాయికుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు డా. ఆదిత్య కిరణ్, డా. మాధురిలను ఎమ్మెల్యే అభినందించారు. ఆస్పత్రి యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వైద్యులు పాల్గొన్నారు.

## అల్ఫా ఫిట్నెస్ జిమ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య..

షాద్ నగర్ పట్టణం లో మహేష్, ఉదయ్ ఏర్పాటు చేసిన అల్ఫా ఫిట్నెస్ జిమ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య పాల్గొన్నారు. వారితో పాటు మల్చలం మురళి, రమేష్, ప్రసాద్, రమణ, శరత్, చక్రి,ధన్ రాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా చిన్న వయసులో జిమ్ సెంటర్ ను ప్రారంభించినటువంటి ఉదయ్, మహేష్ లను శ్రీవర్ధన్ రెడ్డి గారు అభినందించారు. అదేవిదంగా ఆరోగ్యమైన భారతం లో ఆరోగ్యవంతమైన యువతరం అవసరమని, అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోషల్ మీడియాలోనే కాకుండా శారీరకంగా దృఢత్వాన్ని పెంచుకోవాలని అన్నారు



## జిహెచ్ఎంసి ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఐఎన్టియుసి ప్రతినిధి బృందం...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** జిహెచ్ఎంసి ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఐ ఎన్ టి యు సి ప్రతినిధి బృందం ఆదివారం కలిసి సమస్యలను వివరించారు.ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి వి.భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆర్ డి చంద్ర శేఖర్, రాజ్ రెడ్డి, మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్, ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి నేతృత్వంలోని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధి బృందం, ఆల్విన్ హౌసింగ్ సొసైటీ కూకట్‌పల్లి ఉద్యోగులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలపై చర్చించడానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ర రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు.సమావేశంలో, ఐ ఎన్ టి యు సి ప్రతినిధి బృందం ఆల్విన్ హౌసింగ్ సొసైటీ–కూకట్‌పల్లికి సంబంధించి వివిధ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు మరియు సవాళ్లను హైలైట్ చేసింది. ఎందుకంటే ఈ అభ్యర్థనలు ఎం ఆర్ ఓ మరియు జిహెచ్ఎంసి అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.ప్రతినిధి బృందం విన్నవించిన విషయాలను వేం నరేంద్ర రెడ్డి ఓపికగా విని, ఆల్విన్ హౌసింగ్ సొసైటీ మరియు దాని ఉద్యోగుల యొక్క అన్ని నిజమైన ఆందోళనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను ప్రస్తావించడంలో ఐ ఎన్ టి యు సి యొక్క నిర్మాణాత్మక విధానాన్ని ఆయన ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీ పనితీరులో కీలక పాత్ర పోషించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం తమ ముందు ఉంచిన డిమాండ్లపై సానుకూల వైఖరి తీసుకుంటుందని మరియు కార్మిక వర్గానికి న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.

## బోనాల సందర్భంగా సీతారామ ఆలయంలో సమావేశం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్పల్లి లోని శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా కూకట్పల్లి శ్రీ చిత్తారమ్మ ఆలయంలో కార్యనిర్వహణ అధికారి అంజయ్యతో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు కలిసి వచ్చే ఆదివారం జరిగే బోనాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలనీ కమిటీ సభ్యులు కార్యనిర్వహణ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య, సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్), మేకల సుదర్శన్, సి హెచ్ శ్రీనివాస్ గౌడ్, ముసలి బాలరాజ్, తీగల కృష్ణారావు, గుత్తికొండ వెంకట్రావు, అరిగే శ్రీనివాస్, అంకెనపల్లి రమేష్, రాజు యాదవ్, తూర్పుటి కృష్ణవేణి, యంజాల సుజాత, బాషుపాక నాగమణి పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్‌పై అనపర్తి,బిక్కవోలు ఎస్సైలు అవగాహన





**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి, బిక్కవోలు):** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అనపర్తి, బిక్కవోలు ఎస్ఐలు శ్రీను నాయక్, వాసంశెట్టి రవిచంద్ర కుమార్ అన్నారు. ఆదివారం అనపర్తి కెనాల్ రోడ్డులోగల వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అనపర్తి ఎస్సై శ్రీను నాయక్,, బిక్కవోలు బ్రిడ్జి సెంటర్ వద్ద ఎస్ఐ రవిచంద్ర కుమార్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడటం వలన ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా యువతకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని వాహనదారులకు వివరించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు తప్పవని ఎస్ఐలు శ్రీను నాయక్, రవిచంద్ర కుమార్ హెచ్చరించారు.

## ఆశాఢ మాస బోనాల ఉత్సవాలల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 13 :** జహీరాబాద్ పట్టణంలోని గడి ఆర్య నగర్ విధి లో ఆదివారం జరిగిన ఆశాఢ మాస ఊరడమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి,మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్,మహిపాల్ రెడ్డి,అక్తర్ గోరి,రంగా అరుణ్,కాశీనాథ్,ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,అశ్విన్ పాటిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి,అక్బర్,జావిద్,హఫీజ్,జుబేర్,రాజు నాయక్,మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,కిరణ్ గౌడ్,జగదీశ్వర్ రెడ్డి,నథానెయల్,అక్షయ్ జాడే,విష్ణువర్ధన్ రెడ్డి,నర్సింహా యాదవ్,పాండు యాదవ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకు సన్మానం



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 13:** బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక కోసం గత సంవత్సరం నుండి ఎంపిక ప్రక్రియలో బీసీ అభ్యర్థుల నినాదంతో ఆశావావులు తెరపైకి రావడంతో రాష్ట్ర అధ్యక్షులు ఎన్నిక ఉత్కంఠగా మారింది. ఇటీవల కేంద్ర అధిష్టానం రాష్ట్ర అధిష్టానాలు రాష్ట్ర అధ్యక్షునిగా సింగిల్ నామినేషన్ దాఖలు చేయడంతో ఇటీవల తెరదించింది. విద్యార్థి దశ నుండే ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా, సంఘ్ పరివార్లో ఎంతో క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన నిరంతరం ప్రజాసేవకే అంకితమైన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్, ఉన్నత న్యాయస్థానంలో సీనియర్ న్యాయవాది, అన్ని వర్గాల ప్రజలకు ఆప్తుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావును తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ క్యాడర్లో ప్రజలలో హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు ను హైదరాబాదులోని వారి స్వగృహంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారును స్వాగతిస్తున్నారని, రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదేవిధంగా ఉప ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు నాయకత్వంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో ఏ ఎన్నికైన జరిగిన బిజెపి అభ్యర్థుల గెలుపు తధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం ఆలేరు మండల కన్వీనర్‌గా గంగదారి సుధీర్ కుమార్

**యాదాద్రి భువనగిరి జిల్లా,జూలై 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రం నందు దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రి.నెం.87/2018 (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తించబడినది) ఆదేశాల మేరకు ఆలేరు మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, సభ్యులు గుమ్మడి రమేష్, జివికపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన ఆలేరు కుమ్మర సంఘం మండల కన్వీనర్ గా గంగదారి సుధీర్ కుమార్, కో–కన్వీనర్గా కొరుటూరు ఉపేందర్ మరియు జివికపల్లి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు ఆలేరు మండల కమిటీ సభ్యులుగా కందికొండ సాగర్, కొరుటూరు శ్రీనివాస్, విజ్జగిరి లక్ష్మీనారాయణ, శనిగారం రవీందర్, తేరాల రమేష్, గంగ దారి మహేందర్, గంగ దారి రాజు, గంగ దారి పరమేష్, గంగ దారి శ్రావణ్, గంగ దారి సాగర్, గంగ దారి సాయి కిరణ్ , శనిగారం సత్యనారాయణ, పారెల్లి ఆంజనేయులను ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ కుమ్మరి సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. నూతన మండల కన్వీనర్గా ఎన్నికైన గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ మాఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కోట శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటు...

### - బ్రాహ్మణ సంఘం నాయకులు కోదండరామయ్య

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** అన్ని రకాల పాత్రలను అవలీలగా పోషించి ప్రేక్షకు అభిమానాన్ని చురగొన్న సీనియర్ నటులు కోట శ్రీనివాసరావు మృతి చెందడం సినీ పరిశ్రమకు తీరని లోటని కూకట్పల్లి నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం నాయకులు కోదండరామయ్య పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు మృతిపట్ల తీవ్ర విచారము వ్యక్తం చేశారు.

## ఫిరోజ్ గూడాలో ఘనంగా బొడ్రాయి పండుగ...

### - ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్ దంపతులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి బాలనగర్ ఫిరోజ్గూడలో ఆదివారం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బొడ్రాయి ప్రతిష్ట ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించగా ఆయన నిర్వాహకులను అభినందించారు. స్థానిక నాయకులు లక్ష్మయ్య, మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి, బందీగా బాలనరసింహ, శేఖర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్‌ను కలిసిన కాపు సంఘం నేతలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజక వర్గానికి చెందిన కాపు సంఘం నేతలు టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాపు సంఘం నేతలు బండి రమేష్ నీ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాపు సంఘం అధ్యక్షులు పి ఎస్ ఆర్ కె భగవాన్ , గౌరవ అధ్యక్షులు బచ్చు రాజా, ఉపాధ్యక్షులు బచ్చు మల్లి, వెంకట సుభాష్, మురళి , సెక్రెటరీ నరేన్, ట్రెజరీ కొత్తపల్లి సుబ్బారావు, సంఘం కార్యవర్గ సభ్యులు గంధం రామారావు, ఈశ్వర్, బాలాజీ,చైతన్య నాయుడు, సుబ్బు, సత్తిబాబు, సందీప్, హరి తదితరులు పాల్గొన్నారు.నూతనంగా ఏర్పడిన సంఘానికి బండి రమేష్ శుభాకాంక్షలు తెలియజేసి ఎటువంటి సమస్యలున్న అండగా ఉంటానని బరోసా ఇచ్చారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు: మాదారపు చరణ్

**నర్సంపేట జులై 13:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఇటీవలే కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్ ఏకగ్రీవంగా నియమించినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పదవులు ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి భక్తుడిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి విధేయుడుగా తనకు నమ్మకంగా అపజెప్పిన ప్రతి బాధ్యతను బాధ్యతతో నెరవేరుస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.



# షాకిస్తున్న ఓటర్ లిస్ట్! అందరూ వాళ్లే ఉన్నారు!



**బీహార్ జులై 13:-** త్వరలోనే బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం కేంద్రం ఎన్నికల సంఘం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఈ ఏడాది చివరి కల్లా ఎన్నికలు జరగనున్నాయి. అయితే ప్రస్తుతం ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను సమీక్షిస్తోంది. రాష్ట్రంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో కళ్లు బైర్లు కమ్మే విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఎన్నికల కమిషన్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నారు. ఇలా పరిశీలిస్తుండగా పెద్ద సంఖ్యలో మూడు దేశాలకు చెందిన వారే ఉన్నట్లుగా జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్‌కు చెందిన వారే ఎక్కువగా ఉన్నట్లు తేలింది. దీంతో ఆగస్టు 1 నుంచి పౌరసత్వ స్థితిని అంచనా వేయడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబోతున్నట్లు సమాచారం. ఇక సెప్టెంబర్ 30న ఎన్నికల సంఘం తుది జాబితాను విడుదల చేయనుంది. దీంతో అక్రమ వలసదారులను మినహాయించనుంది. అక్రమ విదేశీ వలసదారులపై కఠిన చర్యలు తీసుకునేందుకే ఈ డ్రైవ్ ప్రారంభిస్తున్నట్లు ఈసీ తెలిపింది. అయితే దీనిపై విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఎన్డీఏ కూటమికి అనుకూలంగా వ్యవహరించడానికే ఈ డ్రైవ్ చేపట్టినట్లు ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈసీ విధానంపై సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. దీనిపై వివరణ ఇవ్వాలని కోరింది. ధృవీకరణ కోసం ఆధార్, ఓటరు ఐడీ, రేషన్ కార్డులను చెల్లుబాటు అయ్యే పత్రాలుగా పరిగణించాలని పోల్ సంస్థను ధర్మాసనం ఆదేశించింది. అయితే ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన భారతీయ పౌరులను చేర్చడమే తమ లక్ష్యమని ఎన్నికల సంఘం ఉద్దేశం అని పేర్కొంది. అందుకే ఈసీ ప్రత్యేక ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణను చేపట్టినట్లు చెప్పుకొచ్చింది. ఇలాంటి సర్వేను చివరిసారిగా 20 ఏళ్ల క్రితం ఎన్నికల సంఘం చేపట్టింది. అప్పటి నుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతోంది. అక్టోబర్ లేదా డిసెంబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల జరగనున్నాయి. ఇందుకోసం ఈసీ కసరత్తు ప్రారంభించింది. ఓటర్ల జాబితా సవరణ పూర్తి కాగానే.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇక 2026లో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# నటన అంటే ఏంటో చూపించాడు

- సీఎం చంద్రబాబు నివాళి



**హైదరాబాద్ జులై 13:-** సీనియర్ నటుడు కోట శ్రీనివాస్ మృతిపట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. కోట మృతదేహానికి చంద్రబాబు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కోట శ్రీనివాస్ మరణం చాలా బాధాకరం. ఆయన లేని లోటును ఎవరూ తీర్చలేరు. ఇండస్ట్రీకి నటన అంటే ఏంటో చూపించారు. 40 సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు కోట శ్రీనివాస్. నేను సీఎంగా ఉన్నప్పుడు ఆయన ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన సినీ ఇండస్ట్రీతో పాటు రాజకీయాల్లోనూ ఎంతో చురుగ్గా పనిచేశారు అని గుర్తు చేసుకున్నరు సీఎం చంద్రబాబు. ఒకే సీనులో అన్ని హావభావాలు కనబరిచే గొప్ప నటుడు కోట శ్రీనివాస్. అరుదైన విలక్షణ నటుడుగా గుర్తింపు పొందిన వ్యక్తి ఆయన. పద్మశ్రీ అవార్డుతో నంది అవార్డులు అందుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటున్నాను అంటూ తెలిపారు సీఎం చంద్రబాబు నాయుడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు చంద్రబాబు.

# పేర్ని నాని గుడివాడ వెళ్తే కొడతారని హౌస్ అరెస్ట్ డ్రామా



**విజయవాడ జులై 13:-** పేర్ని నాని గుడివాడ వెళ్తే కొడతారనే హౌస్ అరెస్ట్ డ్రామా చేశాడు అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గుడివాడ వెళ్లే దమ్ము ధైర్యం లేక ఇంట్లో కూర్చుని హౌస్ అరెస్ట్ చేశారని చెప్పుకుంటున్నాడు.. సాక్షాత్తు జిల్లా ఎస్పీనే మేము హౌస్ అరెస్టు చేయలేదని చెప్పారు.. నిన్న గుడివాడలో జెడ్పీ చైర్మన్ హారిక, రాము దంపతులు టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టారు.. గతంలో జరిగిన జడ్పీ సమావేశాల్లో కూడా చైర్మన్ ఇదే విధంగా వ్యవహరించింది అని పేర్కొన్నారు. తప్పు చేసిందే కాకుండా బీసీ కార్డు తెరపై తెస్తున్నారు అని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సభలు పెట్టుకుంటే మాకు అభ్యంతరం లేదు.. ఆ పేరుతో రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తే మాత్రం ఉపేక్షించే లేదని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వైసీపీ జాడ కూడా కనపడదు.. మచిలీపట్నంలో వంగవీటి మోహన రంగా ఫ్లెక్సీ చించి, అశాంతిని సృష్టించాలని చూస్తున్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గంగధర్ ని ఆదేశించామని మంత్రి రవీంద్ర వెల్లడించారు.

# గురుకుల పాఠశాలలో ఖాళీలు భర్తీ

**తొండూరు జూలై 13:-** మండల పరిధిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 6 7 8 9 తరగతుల విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసి సీట్లు రానివారు ఈనెల 16వ తేదీ చిన్న చౌక్ గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేయడం జరిగింది ఈ కౌన్సెలింగ్ లో పాల్గొని సీట్లు కావలసినవారు కౌన్సిలింగ్ కు వెళ్ళవలెనని తెలియజేయడం జరిగింది. అలాగే పదవ తరగతి ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు నేరుగా సీట్లు పొందాలను కునేవారు కూడా కౌన్సిలింగ్ కు హాజరు కావచ్చునని వారు తెలియజేయడం జరిగింది.

# బహుజన కార్యక్రమంకు మద్దతు ప్రకటించిన పులివెందుల బిసి నాయకులు

**పులివెందుల జులై 13:-** రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం కు పులివెందుల లో ని బీసీ నాయకులు నాయకులు మద్దతు ప్రకటించి పోస్టర్ విడుదల చేయడం జరిగింది పులివెందుల పాత ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు మీడియా ప్రతినిధులు తో మాట్లాడుతు, దేశం లో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో వాటా కావాలి అని, చట్ట సభలలో బిసి లకు 44%శాతం రిజర్వేషన్ల ను అమలు చేయాలని, విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థలలో, ప్రయివేట్, కార్పొరేట్ సంస్థ లలో 44%శాతం బిసి లకు రిజర్వేషన్ కోసం అన్ని పార్టీ లు, ప్రజా సంఘాలు, దళిత, గిరిజన



సంఘాలు మద్దతుగా నిలవాలని, బహుజన ప్రతినిధులు ఈ డిమాండ్ కోసం తమ వేదిక లలో గళం విప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సందర్భంగా పార్లమెంట్ లో కులాల వారీగా జనాభా ను లెక్కించాలని తీసుకొన్న నిర్ణయం ను స్వాగతీస్తూ ఈ డిమాండ్ కోసం సహాయం చేసిన వారికి అభినందనలు తెలియ చేసే కార్యక్రమం ను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి చేపట్టడం జరిగింది. ఈ బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఆగస్టు 3న అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ లో జరుగుతుంది. కావున బహుజన విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, కళాకారులు, రాజకీయ నాయకులు కార్యకర్త లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు పార్లమెంట్లో రాష్ట్రాలలో ఉన్న బీసీల రిజర్వేషన్లు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఆనాడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బీసీ రిజర్వేషన్లకు మద్దతు పట్టించాలని ఇప్పుడు ఆ విషయాన్ని మరిచిపోయారన్నారు అదేవిధంగా బీసీల పార్టీ బీసీలు ఈ పార్టీకి ఎన్ని ముఖాన్ని చెప్పకుండా తెలుగుదేశం పార్టీ కూడా బీసీల మనవడు కోసం కృషి చేయలేదని నాగరాజు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బిసి సంఘాల నాయకులు మరియు ఎంప్లాయిస్ నాయకులు పాల్గొన్నారు

# పేదల గుండె చప్పుడు సుగవాసి పాలకొండ్రాయుడు

**రాయచోటి జులై 13:-** మేము ఎన్టీఆర్ వారసులంమేము చంద్రబాబు గళంమేము లోకేష్ సైన్యం. సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. వర్గాల పేరిట టీడీపీ కార్యకర్తలకు ద్రోహం చేస్తే బండకేసి కొడతాం అని సుగవాసి ప్రసాద్ బాబు వెంట తిరిగారనో, పాలకొండరాయుడు మనిషనో దూరం పెడితే... వచ్చే ఎన్నికల్లో కాళ్ళు పట్టుకునేలా చేస్తామని పేర్కొన్నారు .పసుపు జండా మోసిన వాళ్ళను తొక్కలాంటే తరిమి కొడతాం. టీడీపీ కార్యకర్తల పై చేయి వేస్తే... మీ తాతల దగ్గర కు పంపిస్తామని సుభాష్ ప్రసాద్ బాబు అన్నారు. మేమే ఆకాశం పై కూర్చోబెట్టాం... మేమే నెలకేసి కొడతాం. మా గ్రామాల్లో, మా అభిమానులు ఉన్న చోట్ల వేల ఓట్ల మెజారిటీ వస్తే.. మీరు అస్థానం లో కూర్చున్నారు. ప్రజలను దోపిడీ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పసుపు జండా మోసినోళ్లను కాకుండా...మీకు చాకిరీ చేసినోళ్లకు గ్రామ కమిటీ ల్లో వేస్తున్నారు. పదవులకో, కాంట్రాక్టు లకోసం విడిపోతే... మిమ్మల్ని తొక్కేస్తారు, అలుచుగా చూస్తారు. నా వెంట నడిచే ప్రతి ఒక్కరిని గుర్తు పెట్టుకుంటా, కీడు చేసినోళ్లను గుర్తు పెట్టుకుంటానని



సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. పేద ప్రజల గుండెచప్పుడు, ప్రజానాయకుడు, పెద్దాయనగా పిలిపించుకున్న మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు బడుగు,బలహీన, మైనారిటీ వర్గాల ఆశాకిరణం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. ఆదివారం సుండుపల్లి టౌన్లో స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు గారి సంస్మరణ సభను టీడీపీ నాయకులు,సుగవాసి అభిమానులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు హాజరైన ప్రసాద్ బాబు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి స్వర్గీయ మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు గారి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సుండుపల్లి మండలంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పెద్దాయన పాలకొండ్రాయుడు గారు రాజకీయంగా,ఆర్థికంగా అండగా నిలిచారన్నారు. పాలకొండరాయుడు గారితో తమకున్న అనుబంధాన్ని సుండుపల్లి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాత రోజులను గుర్తు చేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తన తండ్రి వేసిన అడుగుజాడల్లోనే ముందుకు వెళ్లి బడుగు,బలహీన, మైనారిటీ వర్గాలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మీకు ఏ అవసరం వచ్చినా నేనుంటానంటూ సుగవాసి ప్రసాద్ బాబు టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు భరోసా కల్పించారు.

# కడప నగర నార్త్ జోన్ విస్తృతస్థాయి సమావేశం

- కడప నగరంలో నార్త్ జోన్ విస్తృత స్థాయి సమావేశం
- బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహణ

**కడప జులై 13:-** నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటర్నేషనల్ కళ్యాణమండపంలో నార్త్ జోన్ విస్తృత స్థాయి సమావేశం మరియు "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష మరియు కడప నగర మేయర్ కే. సురేష్ బాబు డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన అంజాద్ భాష మాట్లాడుతూ, "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాల పుట్టిన పార్టీ, పార్టీకి కార్యకర్తలే బలం. వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం. వాళ్ల సమస్యలు మా సమస్యలే," అని పేర్కొన్నారు. అలాగే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో రానున్న ప్రభుత్వం 2.0లో అందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఆయన మాట్లా డుతూ, "ప్రస్తుత




కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. కానీ ఇప్పటివరకు ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేకపోయారు. ప్రజలకు మోసం జరిగింది. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఇబ్బందులు కలిగించడాన్ని సహించం," అని స్పష్టం చేశారు. శాసనసభ్యురాలుగా "గెలిచిన మరుసటి రోజే 10 కార్లలో రవీంద్రనగర్‌లో వెళ్లి షామీర్య, లా కాలేజ్ బ్రిడ్జిలు ఆరు నెలల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ ఏడాది దాటుతున్నా ఒక్క ఇటుక కూడా కదలలేదు," అని అంజాద్ భాష ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన జీవోలు ప్రస్తుతం డేట్లు మార్చి, వాటిని కొత్త జీవోలు చూపిస్తున్నారు అని ఆరోపించారు. "జనానికి అభివృద్ధి కావాలి కానీ, శాసన సభ్యురాలు ప్రచారపోకడలతో కాలం గడుపుతున్నారు. ప్రజల ముందు ఆమె సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది," అని తేల్చిచెప్పారు. నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాజ్, సౌత్ జోన్ అధ్యక్షులు ఐస్క్రీం రవి, వెస్ట్ జోన్ అధ్యక్షులు నాగేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, బంగారు నాగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య, జిల్లా మహిళా అధ్యక్షురా లు టిపి వెంకటసుబ్బమ్మ, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు గురు సాయి దత్త, నగర అనుబంధ అధ్యక్షులు కంచుపాటి బాబు, రాకింగ్ తన్వీర్, నందలూరు ఫయాజ్, చైతల్య, అశోక్ రెడ్డి, డాక్టర్ అజ్గర్ అలీ ఖాన్, నిశాంత్, కార్పొరేటర్లు చెన్నయ్య, అరిఫుల్లా, జిలాన్, షఫీ, చాక్లెట్ గౌస్,అలీ అక్బర్, షంషీర్, మహమ్మద్ రఫీ, బసవరాజు, మక్బూల్, పీరు, కో ఆప్షన్ సభ్యురాలు మరియులు మహిళా నాయకులు ఉమామహేశ్వరి,సునీత రెడ్డి,రత్నకుమారి, మల్లేశ్వరి, శివమ్మ, పద్మ, నివేదిత, సుజిత, కమల్ బి తదితరులు ఉన్నారు.

# ఆర్టిసి కాలనీ యోగ సెంటర్

## - గవయ్య యోగ గురువు ఆధ్వర్యంలో యోగ గురువులకి సన్మానం

**షాద్ నగర్, జూలై 13:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ యోగ సెంటర్ లో గవయ్య ఆధ్వర్యంలో యోగ గురువులకి సన్మానం ఆర్టిసి కాలనీ యోగ సెంటర్ లో ఈరోజు ఘనంగా యోగ గురువులకు సన్మానం చేయడం జరిగింది. గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం నా యోగా గురువులు సోమ శ్రీనివాస్, శివ కర్ణాకర్, ఉమా,గవయ్య యోగ గురువులకు ఘనంగా సన్మానించుకున్న యోగా సభ్యులు ఈ సందర్భంగా యోగ గురువులు మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుంచి ఎంతోమందికి యోగా శిక్షన ఇవ్వడం జరిగింది. ప్రజలకు యోగాపై అవగాహన కల్పించారు. మంచి ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, కోసం రోజు వారి యోగ అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినోద్, ప్రకాష్,రవి,జగన్, సోమేశ్, బ్రహ్మాచారి, సుబ్రహ్మణ్యం, ఉపేందర్, వీరేష్,సురేష్, శ్రీనివాస్, త్రిపుర,అనిత, తదితరులు యోగ సభ్యులు పాల్గొనడం జరిగింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ప్రజల చైతన్యంతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

● రాజకీయ వ్యవస్థలో మార్పుతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడుతుంది: ప్రొఫెసర్ హరగోపాల్




**వరంగల్, జులై 13:** గత పాలకుల విధానాల వల్ల విద్య, వైద్యం లాంటి మౌలిక రంగాలు నాశనమయ్యాయని, ప్రజల రాజకీయ చైతన్యంతో, రాజకీయ పార్టీల స్వభావంలో మార్పుతోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడి సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. అప్పుల ఊబిలో తెలంగాణ ప్రభుత్వం – కారణాలు – పరిష్కారాలు అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హొటల్ లో తెలంగాణ ఉద్యమకారుల వేదిక, ఫోరం ఫర్ బెటర్ వరంగల్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి నాయకత్వం వహించిన కెసిఆర్ మేధావుల సూచనలను పట్టించుకున్న పాపాన పోలేదని, కెసిఆర్ ఎవరి మాట వినలేదని, నేటి పాలకులు మేధావుల సూచనలను విన్నప్పటి వాటి అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఆర్థిక శాస్త్రంలో విశ్లేషణలు, సూచనలు ఉంటాయని, రాజకీయ శాస్త్రంలో, రాజకీయాల్లో పరిష్కారాలుంటాయని అన్నారు. తెలంగాణలో పరిష్కారం చూపాల్సిన రాజకీయాలే సమస్యగా మారిన దుస్థితి నెలకొందని అన్నారు. రాజకీయాలకు, ఉపయోగకరమైన నిర్ణయాలకు ప్రజలు కేంద్రంగా ఉంటారని అలాంటి ప్రజల నుండి విలువైన సూచనలు, సలహాలు తీసుకొని పాలకులు అభివృద్ధి ప్రణాళికలు రచించి అమలు పరచాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కోసం నయా ఉదారవాద విధానాల్లో మార్పులు చేయాల్సిన అవసరముందని అన్నారు. విలువలు, ప్రజల అభివృద్ధి లేని రంగాల్లో అభివృద్ధి జరగడం వల్ల సమగ్ర అభివృద్ధి జరగడం లేదని, గత పాలకుల విధానాల వల్ల విద్య, వైద్య, వ్యవసాయ, ఉపాధి రంగాలు కుదేలయ్యాయని, ఆరోగ్యశ్రీ వల్ల ప్రభుత్వ ఆసుపత్రులు, ఫీజు రీఎంబర్స్మెంట్ వల్ల ప్రభుత్వ విద్య నాశనమయిందని అన్నారు. సామాన్య ప్రజలు వాస్తవ స్థితిగతులను అర్థం చేసుకునే స్థితిలో లేరని, ప్రభుత్వ విద్య, వైద్యం వల్ల మేలు జరగదనే బలమైన భావన ప్రజల్లో నెలకొన్నదని అన్నారు. పాలకులు, వ్యాపారులు కలిసి ప్రజలను ఇలాంటి దుస్థితికి నెట్టారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక రంగం బాగుపడాలంటే రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, విలువలతో కూడిన రాజకీయాలు నిర్మితం కావాలని అన్నారు. పౌర సమాజం నిశబ్దంగా ఉంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని, ప్రజల చైతన్యంతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలమని అన్నారు. ఉన్నత విద్య, విశ్వవిద్యాలయాలు బాగుపడే పాలన కోసం ప్రజలు చైతన్యంతో ముందుకు సాగాల్సిన అవసరముందని అన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ అన్ని రకాలుగా ఆగమైన వర్గాలకు న్యాయం జరిగే కొరకు ఏర్పడిన తెలంగాణలో దొరల పాలనలో మరింత ఆగమైందని, మానవాభివృద్ధితో కూడిన ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచించి అమలుపరచాలని, ఆర్థిక రంగాన్ని బాగుపరచే నూతన అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో మేధావులను, ఆర్థిక నిపుణులను, ఉద్యమకారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగుపడడానికి ప్రజల నుండి వారి విలువైన సూచనలను తీసుకోవడానికి రాష్ట్రమంతా సదస్సులను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, ప్రొఫెసర్లు డి నర్సింహారెడ్డి, ఆర్ వి రమణమూర్తి, సదానందం, ఫోరమ్ ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు సుధాకర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్ రావు లు మాట్లాడుతూ అప్పులు చేయని దేశం ఉండదని, అభివృద్ధి నమూనాలో అప్పులు సహజమని, వారసత్వంగా వచ్చిన అప్పుల నమూనాలో భాగంగానే కొత్తగా ఏర్పడిన తెలంగాణలో నయా ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల ఆగమైందని అన్నారు. 1995 లో చంద్రబాబు నాయుడు ప్రారంభించిన నయా ఉదారవాద ఆర్థిక విధామాలను ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి కాలంలో కూడా కొనసాగించడమే కాకుండా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ పాలనలో అన్ని తానై ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చారని, రాష్ట్ర వృద్ధి రేటును పెంచినప్పటికీ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారని అన్నారు. 40 మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి నుండి 170 మిలియన్ టన్నుల ఉత్పత్తికి పెంచిందని, రాష్ట్ర అవసరాలకు మించి ఉత్పత్తిని ఏమి చేయాలో అర్థం కానీ స్థితిలో నేటి తెలంగాణ ఉందన్నారు. పెద్ద ప్రాజెక్టుల నుండి, చిన్న నీటిపారుదల అభివృధి, 24 గంటల ఉచిత కరెంటు కల్పన అంతా వరి ధాన్యం ఉత్పత్తి కోసమే జరిగింది. వరి సాగుకు యాడాదికి 50 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయిస్తుంది. 68 వేల కోట్ల వరి ఉత్పత్తికి 50 వేల కోట్ల ఖర్చు వల్ల తెలంగాణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని అన్నారు. ఈ స్థితినే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాల్సిన దుస్థితి కొనసాగుతుందని తద్వారా మిగతా రంగాలన్నీ కుదేలై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నానాటికి దెబ్బతింటుందని అన్నారు. ఆర్థిక సహాయం అవసరం లేని పెద్ద రైతులకు పంట సహాయం చేయడం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ప్రత్యామ్నాయ వ్యవసాయ అభివృద్ధిని, ఉన్నత విద్య అభివృద్ధిని పట్టించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు.త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో మొత్తం వ్యాపారాలు, సంపద రాష్ట్రేతరులదేనని అన్నారు. ఉచిత పథకాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై భవిషత్ ఆగమయ్యే స్థితి ఏర్పడిందని, రైతు బంధు లాగానే ఫీజు రీఎంబర్స్మెంట్ దుర్వినియోగమవుతుందని, ఉచిత పథకాల వల్ల అభివృద్ధి తిరోగమనం చెందుతుందని అన్నారు. విదేశీ కంపెనీలు ఇండియాకు వస్తుంటే మన దేశంలో చదువుకున్న విద్యావంతులు విదేశాలకు వెళుతున్న దుస్థితిని గమనించాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం నిష్ణాతులతో కూడిన ప్రణాళిక సంఘాన్ని వేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతను గాడిలో పెట్టడంతో పాటు సుస్థిర అభివృద్ధి కోసం కృషి చేయడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సిన అవసరాముందని అన్నారు. ఈ సదస్సు అతిథులకు వీరమల్ల బాబురావు స్వాగతం పలుకగా మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, సుశీల, చాపర్తి కుమార్ గాడ్గే, డాక్టర్ ప్రవీణ్ కుమార్, బుసిగొండ ఓంకార్, వల్లాల జగన్ గౌడ్, సంఘాని మల్లేశ్వర్, కొంగ వీరాస్వామి, మేకల కేదారి యాదవ్, నలిగింటి చంద్రమౌళి, లంకా పాపిరెడ్డి, బొమ్మినేని పాపిరెడ్డి, పల్లపు సమ్మయ్య, న్యాయవాదులు విలాసాగరం సురేందర్ గౌడ్, ఎగ్గడి సుందర్ రామ్, జన్ను పద్మ, బండి మొగిలి, జె జె స్వామి, వివిధ సంఘాల నాయకులు పెండ్లి అశోక్ బాబు, మంద వీరస్వామి, పరిశరాములు, తిరుపతి, బట్టి శ్యామ్ యాదవ్, దిడ్డి ధనలక్ష్మి, సద్గుణ, సురేఖ, స్వరూప, గోధుమల కుమారస్వామి, కొంగర జగన్, సాంబలక్ష్మీ, సూరం నిరంజన్, కూరపాటి భార్గవి, సద్గుణ, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం రద్దు చేసి రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలి




సీఐటీయూ జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్



**హుజురాబాద్, జులై 13:** పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని మరియు వారికి కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ మండల గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం శనిగరపు కొమురయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత అనేక సంవత్సరాలుగా కార్మికులు తమ డిమాండ్ల కోసం పోరాడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ ద్వారా వేతనాలను నేరుగా కార్మికుల ఖాతాల్లోకి జమ చేస్తామని హామీ ఇచ్చినా, అది ఇప్పటికీ అమలు కాలేదని శంకర్ విమర్శించారు. అలాగే, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కాని కార్మికులకు సైతం సమాన వేతనం ఇవ్వాలని, వారి పేర్లను వెంటనే నమోదు చేయాలని కోరారు. గతంలో కార్మికులకు ఇచ్చిన జీవోలను అమలు చేయాలని, అర్హులైన కార్మికులందరికీ 'స్పెషల్ స్టేటస్' హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాలయాపన చేయకుండా, కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, వారి సమస్యలను పరిష్కరించాలని కొప్పుల శంకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనిపక్షంలో, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్మికులను ఏకం చేసి మరో సమ్మె పోరాటానికి సన్నద్ధం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మహంకాళి కొమురయ్య, మండల నాయకులు తునికి సుధాకర్, లింగయ్య, మొగిలి, ఉమ్మడి శ్రీకాంత్, రాజు, మనక్క, సంపత్, నరేష్, నితిన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో శివలింగానికి జలాభిషేఖం



**యాదాద్రి జులై 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఆత్మకూరు గ్రామ ప్రజలకు శివ భక్తులకు రైతులకు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మరియు కమిటీ డైరెక్టర్లు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. తేది-:14.07.2025 సోమవారం రోజున ఉదయం 07:30 గం.ల నుండి మధ్యాహ్నం 11:00 గం.ల వరకు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివలింగానికి వరుణ దేవుని కటాక్షం కోసం వర్షాలు సమృద్ధిగా కురవాలని సదుద్దేశంతో ప్రతి ఇంటికో బిందె నీళ్ల చొప్పున శివుని గుడిలోకి తెచ్చి స్వామి వారికి జలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని గ్రామ ప్రజలు, భక్తులు,మహిళలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు,నేతాజీ మరియు శివాజీ యువజన మండలి సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము. ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలందరూ సహకరించలగలరని కోరుతున్నామని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ విజ్ఞప్తి చేసారు.

# ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో పంచకుండాత్మక చండి, కుబేర,పాశుపత యాగం

- ఈ యాగ ప్రారంభానికి విచ్చేస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి జులై 13:** తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో తేదీ 14 .7 .2025 సోమవారం నుండి 16 .7 .2025 బుధవారం వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి కొరకు భగవంతుని ఆశీస్సులు ఉండాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర లోని దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు బ్ర.శ్రీ దౌలతా బాద్ వాసుదేవ శర్మ గారి అద్వవర్యం లో పంచ కుండాత్మక చండీ ,కుబేర పాశుపత యాగాన్ని ప్రారంభించనున్నారు ఈ మహాయాగం హైదరాబాద్,కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని తుల్జాభవన్ ధర్మశాలలో జరగనున్నది.ఇట్టి యాగ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథిగా తెలంగాణ దేవా దాయా ధర్మాదాయ శాఖ మరియు అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండ సురేఖ వస్తున్నారు కావున రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలలో ఉన్న అర్చకులు సుమారుగా 6000 మంది ధూప దీప నైవేద్య అర్చకులు పాల్గొననున్నారని యాగ పర్యవేక్షకులు రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శులు తిరునగరి వేంకటాద్రి స్వామి అన్న వజ్జల ప్రసాద్ శర్మయాగ విశేషాలను తెలియజేసారు 16వతేది బుధవారం మహాపూర్ణాహుతి ,తెలంగాణా ప్రభుత్వానికి మరియు ప్రజలకు వేద ఆశీర్వచనం చేస్తారు అనంతరం అన్నప్రసాద వితరణ జరగనున్నదని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాలలోని ధూపదీప నైవేద్య అర్చక సంఘ కార్యవర్గాలు జిల్లాలలోని ప్రజాప్రతినిధులు అందర్నీ కలిసి ఆహ్వాన పత్రికలు అందించి సాదరంగా ఆహ్వానించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చకులందరు భాగస్వాములై విజయవంతం చేయాలని అభ్యర్థించారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర సంఘం నిర్వహించే యాగాన్ని విజయవంతం చేయడంలో 33 జిల్లా ల డిడియన్ అర్చక సంసంఘాలు మరియు అర్చకులు ముందు వరుసలో నిలపాలని జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వేంకటాద్రి స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిమెట్ల శివప్రసాద్, కార్య నిర్వాహక అధ్యక్షులు సముద్రాల శ్యాంసుందరాచార్యులు, ఉపాధ్యక్షులు బస్మంగి శంకరయ్య కలకుంట్ల శేషాచారి,కోశాధికారి దేవరాజు ఆంజనేయశర్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి అక్కవరమటం శివ ప్రసాద్ లు సంయుక్తముగా జిల్లా అర్చకులకు పీలుపునిచ్చారు

# కృతజ్ఞత పూర్వక కలయిక



● భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ బిఆర్ గవాయిని గౌరవ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

**యాదాద్రి జులై 13:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ బిఆర్ గవాయిని గౌరవ పూర్వకంగా కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ. భారత న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానమైన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవీని అలంకరించిన రెండో దళిత ముద్దుబిడ్డ జస్టిస్ బిఆర్ గవాయిని ఎమ్మార్పీఎస్ అధినేత ' పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ గౌరవ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. బిఆర్ గవాయి సామాజిక న్యాయం పట్ల లోతైన అవగాహన కలిగి ఉన్న మేధావి, డా.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల అచంచల విశ్వాసం కలిగి ఉన్న న్యాయమూర్తి, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం మీద నిర్దిష్టమైన న్యాయమైన అభిప్రాయం కలిగిన సమానత్వవాది,ఎన్నో చారిత్రక తీర్పులు వెలువరించి న్యాయవ్యవస్థ మీద ప్రజలకున్న నమ్మకాన్ని పెంచిన న్యాయ కోవిదుడు. మరెన్నో చారిత్రక తీర్పుల్లో భాగస్వామిగా ఉండి న్యాయాన్ని నిలబెట్టడానికి ఎంతో కృషి చేసిన 'న్యాయ'వాది. వారు ఆదివారం రోజు హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ గౌరవ పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కష్టపడి ఉన్నత మైలురాయికి చేరుకొని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టినందుకు జసిస్ట్ బిఆర్ గవాయికి మంద కృష్ణ మాదిగ శుభాకాంక్షలు తెలిపారు.

# కమలాపూర్ రైల్వే ఫ్లై ఓవర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిరసన...






**కమలాపూర్, జులై 13:** ఉప్పల్ రైల్వే ఫ్లైఓవర్ అసంపూర్తి నిర్మాణం వద్ద కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి మహేష్ మొండెద్దుల నాగరాజు ఆధ్వర్యంలో విష్ణుదాసు వంశధరావు గూడెపు మొగిలయ్య గణేష్ సత్యపాల్ రాజేష్ తదితరులు రైల్వే ఫ్లై ఓవర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి, ఉప్పల్ రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించి ఆరు సంవత్సరాలు దాటిపోయింది ఇది చాలా సిగ్గుచేటు అయిన విషయం 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కి ఇది కనబడటం లేదా? అసలు ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి తన పార్లమెంటు పరిధిలో లేదని అనుకుంటున్నాడా అని బండి సంజయ్ ని ప్రశ్నించడం జరిగింది. గత జూన్ చివరి వారంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోతే బుల్డోజర్లతో ఇప్పటివరకు జరిగిన నిర్మాణాన్ని కూల్చివేస్తామని జిల్లా బిజెపి అధ్యక్షుడు ఈ బ్రిడ్జి వద్దకు వచ్చి పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది. మరి గడువు దాటిపోయింది బ్రిడ్జిని బుల్డోజర్లతో కూలగొడతారా, నిర్మాణాన్ని పూర్తి చేస్తారా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేయనైనది. నాలుగైదు ట్రైన్లు పాస్ అయితే తప్ప గేటు తీసే పరిస్థితి లేదు ప్రయాణికులు ఒక్కొక్కసారి గంట సమయం వరకు గేటు తీయలేని పరిస్థితిలో నరకాన్ని అనుభవిస్తున్నారు. కావున తక్షణమే రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇక్కడ ధర్నా కార్యక్రమం, రైలు రోకో కార్యక్రమం చేపడతామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ బండి సంజయ్ ని హెచ్చరించనైనది.

# కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలతపై కేసు నమోదు..!



కరీంనగర్ జులై 13:కరీంనగర్ జిల్లా చొప్పదండికి చెందిన భార్యాభర్తల కేసు వివాదంలో సీఐ అత్యుత్సాహం, భార్య తరపు బంధువుల ప్రోత్సాహంతో భర్త శ్రావణ్ కుమార్ పై కేసులు నమోదు చేసినట్లు శ్రీలతపై ఆరోపణలు, తనపై అక్రమంగా కేసులు పెట్టారంటూ సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య యత్నం చేసుకున్న భర్త శ్రావణ్, విచారణ చేపట్టిన సీఐ శ్రీలతపై చొప్పదండి పోలీసులు కేసు నమోదు చేశారు.

# జిల్లా ఆవోప ఆధ్వర్యంలో విహార యాత్ర...




**కరీంనగర్, జులై 13:** కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం కరీంనగర్ వైశ్య భవన్ నుండి బస్ లో మొదట శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్, మల్లూరు దర్శించుకొని, సమ్మక్క సారలమ్మ లను దర్శనం చేసుకొని రామప్ప ఆలయంను దర్శించుకొని ఉల్లాసంగా కుటుంబ సభ్యులతో కలిసి , తిరిగి కరీంనగర్ చేసుకుని చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆవోప ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు కొత్త ప్రకాశ్, వి రవీందర్, పి వి రామక్రిష్ణ, ఎల్ చంద్ర శేఖర్, బండ శివ కుమార్, ఎ రాజేందర్,పట్టణ అద్యక్షులు నలుమచు సుదర్శనం, ప్రోగ్రామ్ ఇంచార్జీ మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి మున్సిపల్‌పై ఎంఐఎం జెండా ఎగురవేయాలి...

● స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికలకు ఎంఐఎం సిద్ధం ● ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి గులాం అహ్మద్ హుస్సేన్ ● 100మంది యువకులు సీనియర్ సిటీజన్స్ ఎంఐఎంలో చేరిక...







**మెట్ పల్లి, జులై 13:**రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, మెట్ పల్లి, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఓ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అఖీల్ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం10 స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరిఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. ఎంఐఎం జగిత్యాల అధ్యక్షుడు యునూస్ నదీమ్, కోరుట్ల అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రజియుద్దీన్, నాయకులు వాజిద్, హాఫీజ్ ఖురేషీ, రహీం, సురేష్, కరీం, మెట్ పల్లి నాయకులు చాంద్ పాషా, షెహబాజ్, మహమ్మద్ ఇర్ఫాన్, హుస్సేన్, గఫార్, చాంద్, షోయబ్, అబ్దుల్ ఘనీ, షకీల్ తో పాటు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓదెలలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరణ కార్యక్రమం







● రాష్ట్ర హై కోర్టు జడ్జి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ ● ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయ వ్యవస్థ ● పెండింగ్ కేసులు పరిష్కారానికి అందరూ సహకరించాలి

**ఓదెల, జులై 13:** న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా అందరు కృషి చేయాలని రాష్ట్ర హై కోర్టు జడ్జి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హై కోర్టు జడ్జి, పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్, హై కోర్టు జడ్జీలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి విచ్చేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల మర్యాద వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హై కోర్టు జడ్జి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పడటం చారిత్రాత్మిక అంశమని, దీని వల్ల ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని, న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు. న్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమాంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని తెలిపారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా అందరు సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు, జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రానికి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు హైకోర్టు జడ్జి లను సత్కరించారు. జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని అందరు బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక పింఛన్లు 6,000కు పెంచాలి: ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ డిమాండ్



**హుజురాబాద్, జులై 13:** దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు అందించే సామాజిక పింఛన్లను ?6,000కు పెంచాలని ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి మంద రాజు మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల సామాజిక పింఛన్లను ?6,000కు పెంచుతామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంతవరకు ఆ హామీని అమలు చేయలేదని, వెంటనే పింఛన్లను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వికలాంగుల ఆధ్వర్యంలో జూలై 17న కరీంనగర్‌లో జరిగే జిల్లా సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని మంద రాజు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి వేలాదిగా దివ్యాంగులు ఈ సదస్సుకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్, రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల రాజ్‌కుమార్, మండల ఇన్‌ఛార్జి మొలుగూరి అశోక్, తాళ్లపల్లి అమరేందర్ గౌడ్, వెంకటరమణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. వీహెచ్‌పీఎస్ హుజురాబాద్ మండల ఇన్‌ఛార్జి రాఘవుల శ్రీనివాస్, కో-ఇన్‌ఛార్జులు కంకణాల రవీందర్ రెడ్డి, మంతెన తిరుపతి, వితంతువుల ఇన్‌ఛార్జి దేవసాని ప్రియ దర్శిని, జమ్మికుంట మండల ఇన్‌ఛార్జి మ్యాతల రంగయ్య, శనిగరపు రమేష్, సైదాపూర్ మండల ఇన్‌ఛార్జి జుక్కోడ్ భిక్షపతి, అంబాల తిరుపతి, వీణవంక పైడిమల్ల శ్రీనివాస్, సిర్సేడు చేరాల వైకుంఠం తదితరులు కూడా పాల్గొన్నారు.

# తీర్మానం మల్లన్నపై దాడి ఖండిస్తున్నాం: టీజేఎస్ఎస్

- తెలంగాణ జాగృతి అధ్యక్షులుగా బీసీ అభ్యర్థి పేరు ప్రకటించగలరా.?
- రాజకీయ లబ్ధి కోసమే బీసీ వాదం ఎత్తుకున్న కవిత
- బీఆర్ఎస్ పార్టీ ఇంటి పోరు పడలేకనే తెలంగాణ జాగృతి ఓవరాక్షన్
- అధికారంలో ఉన్నప్పుడు బీసీలు కనపడలేదా.? ఇప్పుడు ఉత్తిత్తి ప్రేమ ఎందుకు.?
- తీన్మార్ మల్లన్న సామెతలలో తప్పేముంది, సామెతలను కూడా తప్పుపట్టే సంస్కారం మీది
- అధికారంలో ఉన్న లేకున్నా బీఆర్ఎస్ చేస్తున్న దాడులు బీహార్ మూలాలకు కారణమా.?

**హైదరాబాద్, జులై 13:**ప్రశ్నించే గొంతుకులను అణిచివేయాలని గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఎంతోమంది జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టిందని, పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు జర్నలిస్టులు, బీసీ కుల సంఘాలు, బీసీ వాదం ఎక్కడా మాట్లాడని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పుడు బీసీ వాదంతో బీసీలకు న్యాయం చేస్తానని 42% బీసీ రిజర్వేషన్ అమలుకై పోరాడుతున్నానని కల్లబొల్లి మాటలు చెబుతూ తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకుంటూ బీసీ వాదాన్ని ముందుకేసుకుని తన రాజకీయ లబ్ధి కోసం పరుగులు పెడుతుందని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారని తన గుండాలతో తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేయడం అమానుషమని, మల్లన్న తప్పుగా మాట్లాడితే చట్టపరమైన చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రికి శాసనమండలిలో, పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి తప్ప తన అనుచరుల పేరుతో గుండాలను ఏర్పాటుచేసివి మల్లన్న పై దాడి చేపించడం అమానుషమని ఈ దాడిని టిజేఎస్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలుగా బీసీ బిడ్డను కల్వకుంట్ల కవిత ప్రకటిస్తుందా.? అని ఈ సందర్భంగా అన్నారు. బీసీ వాదాన్ని ముందుకు తీసుకెళుతున్న తీన్మార్ మల్లన్న కు బీసీల నుండి భారీగా మద్దతు వస్తుందని ఓర్వలేక కవిత చిల్లర రాజకీయాలు చేయడం జరుగుతుందన్నారు. బీసీలకు తెలంగాణ జాగృతిలో అధ్యక్ష స్థానాన్ని కల్పిస్తుందా.? తన రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ పార్టీలో ఇంటి పోరు పడలేక బిఆర్ఎస్ నుండి అనధికారికంగా వెల్లగొట్టారని దానితో తెలంగాణ జాగృతి పేరుతో ప్రజలతో మమేకమై తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవాలని చూస్తున్న కల్వకుంట్ల కవిత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు తమ ప్రభుత్వం ఏమి న్యాయం చేసిందని ఈ సందర్భంగా టీజేఎస్ఎస్ ప్రశ్నిస్తోంది. ప్రశ్నించే గొంతుకలను అనచివేయడం ఎవరి తరం కాదని, తప్పు చేసిన వారిని ప్రజలు తప్పకుండా శిక్షిస్తారని, దౌర్జన్యాలతో భయభ్రాంతులను చేసి అంచివేయాలని చూస్తే ఎవరు చూస్తూ ఊరుకోరని తప్పు ఎవరు చేసినా పార్టీలకు అతీతంగా టీజేఎస్ఎస్ ఖండిస్తదని ఈ సందర్భంగా అన్నారు.బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ఉద్యమ సమయంలో ఎస్సీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించి అధికారం చేపట్టాక బడుగు బలహీన వర్గాలను దూరం పెట్టలేదా అని ఈ సందర్భంగా అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీన్మార్ మల్లన్న కార్యాలయం పై దాడులు చేయడం అధికారం పోయిన తర్వాత కూడా దాడులు చేయడం చూస్తుంటే బీఆర్ఎస్ నేతలకు బీహార్ మూలాలు ఇంకా రక్తంలో ఉన్నాయా అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనిపియ్యని మీ పార్టీ అధ్యక్షునికి ఎమ్మెల్సీ కవితకు ఇప్పుడు బీసీ బిడ్డలు కనిపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దమ్ముంటే ముందుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బడుగు బలహీన వర్గాలను ప్రకటించమని ఈ సందర్భంగా టీజేఎస్ఎస్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇకపై ప్రశ్నించే గొంతుకలు జర్నలిస్టులపై ఎవరు దాడి చేసిన తప్పుడు కేసులు పెట్టిన బడుగు బలహీన వర్గాల బిడ్డలు చూస్తూ ఊరుకోరని ఈ సందర్భంగా టీజేఎస్ఎస్ నేతలు తెలిపారు.

## సేఫ్టీ మోకులపై అవగాహన, పంపిణీ




**పరకాల, జులై 13:** పరకాల మండలం నాగారం గ్రామంలో గీతా పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు ఏరుకొండ సంతోషం, మార్క శ్రీనివాస్ అధ్యక్షతన కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు మార్క రామన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కాటమయ్య రక్షణ కవచం పై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేఫ్టీ మోకుల ను పంపిణీ చేశారు.ముఖ్య అతిథి గా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాటమ య్య రక్షణ కవచం జిల్లా ఇన్చార్జ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ ఇచ్చి, కిట్లు పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ.. గీతా కార్మికులు ప్రభుత్వం ఇచ్చిన సేఫ్టీమోగులను వినియోగించి ప్రాణాలు కాపాడుకోవాలని వారు సూచించారు. బీసీ వెల్ఫేర్ అధికారులు వరంగల్ జిల్లా కాటమయ్య రక్షణ కవచం జిల్లా ఇన్చార్జ్ తాళ్లపల్లి నరసయ్య గౌడ్, ట్రైనర్స్ మోడెం రాజేందర్ గౌడ్, మోటపోతుల రాజు గౌడ్, గునిగంటి బుచ్చి రాములు గౌడ్, తడక వేణు గౌడ్, పంజాల సాంబరాజు గౌడ్, కొత్తకాండ సదానందం గౌడ్, మచ్చ గురువ య్య గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నాగపూరి రాజయ్య గౌడ్, పంజాల పరమేశ్వర్ గౌడ్, బీసీ వెల్ఫేర్ అధికారులు స్థానిక గీతా కార్మికులు పాల్గొన్నారు.

## అడగగానే మా దేశాయిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



**గంగాధర జులై 13:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లోవేములవాడ నుండి గంగాధర వరకు వయా దేశాయిపల్లి, రత్నంపేట, రామన్నపేట, బోయినపల్లి, తడగొండ మీదుగా గంగాధర వరకు బస్సు సౌకర్యానికి ప్రత్యేక చొరవ తీసుకోని అధికారుల తోని మాట్లాడి బస్సు ప్రారంభనికి సహకరించిన చొప్పదండి శాసన సభ్యులుకి మా గ్రామస్థుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు.

# ఉద్యోగ విరమణ పొంది నెలలు గడిచిన పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లింపులు ఏవి!






- పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే మంజూరు చేయాలి
- స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ (యస్ జిపిఎటి)

**హనుమకొండ, జులై 13:**ఉద్యోగ బాధ్యతల నుండి విరమణ పొంది నెలలు గడిచినా పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లింపులు జరగలేదని, పెన్షనర్స్ ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలని, తక్షణం బెనిఫిట్స్ సంబందితుల ఖాతాలలో జమ చేయాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ కాశిబుగ్గ యూనిట్ సమావేశం తుమ్మ వీరయ్య అధ్యక్షతన స్థానిక సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో జరుగగా.., యూనిట్ ప్రధానకార్యదర్శి ఎం డి మదార్ సాహెబ్ కార్యదర్శి నివేదికను, ఆర్థిక కార్యదర్శి మధు సూదనరావు ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్,ఎన్నికల అధికారిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు, పరిశీలకులుగా జిల్లా కమిటీ సభ్యులు కుమారస్వామిలు వ్యవహరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సదానందం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజయ్యలు హాజరు కాగా.., సుమారు 120 మంది పెన్షనర్లు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఎన్నికలలో దిగువ పేర్కొన్న వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు ఎం డి మదార్ సాహెబ్ గౌరవ అధ్యక్షులుగా తుమ్మ వీరయ్య అసోసియేట్ అధ్యక్షులు వోడపల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి కందగట్ల యాదగిరి ఉపాధ్యక్షులు పులిచేరి సూరయ్య, చందన శ్రీనివాసులు, గుండేటి రమణయ్య, పరికి రత్నం,కార్యదర్శులు కుమ్మరి పరశు రాములు,బండి నర్సయ్య, కోట సూర్యం,ఆర్థిక కార్యదర్శి కుసుమ మధుసూదన్ రావు, ముఖ్య సలహాదారు కుసుమ రఘుపతి, సలహాదారులు కె చంద్రకళ ఎన్నికయ్యారు. అనంతరం రామ మనోహర్ మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ అనంతరం వారికి రావాల్సిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్ లతో పాటు లీవ్ ఎన్ క్యాష్మెంట్, జి పి ఎఫ్, జి ఐ ఎస్, టి ఎస్ జి ఎల్ ఐ తదితరాలు నేటికీ విడుదల చేయక పోవడం వలన సమస్యలతో సతమతమై మరణాలు సంభవిస్తున్నాయని, వెంటనే వాటిని విడుదల చేసి భవిష్యత్తులో వారి మరణాలు ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో ఆమోదించిన పెన్షనర్ వ్యతిరేక బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వరంగల్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ లో విలీనం ఈనాడు జరిగిన సమావేశానికి వరంగల్ పెన్షనర్స్ అసోసియేషన్ గా కొనసాగుతున్న కార్యవర్గం మొత్తం వి పరమేశ్వర్ నాయకత్వం లో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ లో విలీనం కావటం జరిగింది.వారికి సమావేశంలో హాజరైన రాష్ట్ర,జిల్లా, యూనిట్ ప్రతినిధులు హర్షధ్వానాల తో ఆహ్వానం పలికారు. దీనికి కృషి చేసిన తుమ్మ వీరయ్య ని అభినందించారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు: మాదారపు చరణ్

**నర్సంపేట జులై 13:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఇటీవలే కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్ ఏకగ్రీవంగా నియమించినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పదవులు ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి భక్తుడిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి విధేయుడుగా తనకు నమ్మకంగా అపజెప్పిన ప్రతి బాధ్యతను బాధ్యతతో నెరవేరుస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# నేటి నుండి కుండాత్మక చండీ, కుబేర పాశుపత యాగం




- తెలంగాణ రాష్ట్ర దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కొరకు యాగం

**ఖమ్మం, జులై 13:**తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 16 బుధవారం వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కొరకు భగవంతుని ఆశీస్సులు ఉండాలనే సంకల్పంతో పంచ కుండాత్మక చండీ, కుబేర పాశుపత యాగాన్ని సోమవారం నుండి ప్రారంభించనున్నామని ఆ సంఘం అధ్యక్షులు బ్ర.శ్రీ దౌలతా బాద్ వాసుదేవ శర్మ తెలిపారు. ఈ మహాయాగం హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని తుల్జాభవన్ ధర్మశాలలో జరగనున్నది. ఇట్టి యాగ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలలో ఉన్న అర్చకులు సుమారుగా 6 వేల మంది





ధూప దీప నైవేద్య అర్చకులు పాల్గొననున్నారని, యాగ పర్యవేక్షకులు రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శులు అన్నావజ్జల ప్రసాద్ శర్మ, తిరునగరి వేంకటాద్రి స్వామి యాగ విశేషాలను తెలియజేసారు. 16వ తేది బుధవారం మహాపూర్ణా హుతి, తెలంగాణ ప్రభుత్వానికి, ప్రజలకు వేద ఆశీర్వచనం చేస్తారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరగనున్నదని తెలియ జేసారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ జిల్లాల లోని ధూపదీప నైవేద్య అర్చక సంఘ కార్యవర్గాలు జిల్లాలలోని ప్రజాప్రతినిధులు అందర్నీ కలిసి ఆహ్వాన పత్రికలు అందించి సాదరంగా ఆహ్వానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ధూప దీప నైవేద్య అర్చకులందరు భాగస్వాములై విజయవంతం చేయాలని అభ్యర్ధించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర సంఘం నిర్వహించే యాగాన్ని విజయవంతం చేయడంలో ఖమ్మం జిల్లా డిడియన్ అర్చక సంఘం, అర్చకులు ముందు వరుసలో నిలపాలని ఖమ్మం జిల్లా డిడియన్ సంగం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు, కన్వీనర్ అన్నవజ్జల ప్రసాద్ శర్మ, జిల్లా అర్చకులను అభ్యర్ధించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆమంచి సురేష్ శర్మ, ఇంగువ సంగమేశ్వర ప్రసాద్ శర్మ, శ్రీధర్ శర్మ, నందుల ఉదయ శర్మ, సుందర్ కుమార చార్యులు, అచ్యుతరమరావు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కురుమేటి రామ కృష్ణ శాస్త్రి, వెలవలపల్లి సురేష్ శర్మ, గణపతి బోట్ల లక్ష్మీనారాయణ శర్మ, అవధానుల రామ శర్మ, స్వామి నాథన్, చిలుకురి నాగమూర్తి, రంగ నాథ చార్యులు, ఇంగువ విద్యా సాగర్ శర్మ, రామలింగేశ్వ ర శర్మ, గూడా పాండురంగయ్య శాస్త్రి, భైరవభట్ల రవిశర్మ, అనిపెద్ది యశ్వంత్శర్మ, కంచల సతీష్ శర్మ, పూర్ణానంద శర్మ, గుండు కాశి విశ్వనాథ శాస్త్రి, తాటికొండల ఆదిత్య శర్మ, యార్లగడ్డ దయానంద్, కరుణాకర్ శర్మ, కొత్తూరు రాజేశ్వర్శాస్త్రి, మట్టపల్లి మల్లిఖార్జున శర్మ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనున్నారు.

# డోపింగ్ కేసు, తాతయ్య మరణం.

## ఏడాదంతా గడ్డు రోజుల్ని దాటి ఛాంపియన్‌గా



పోలాండ్: బ్యూటీ ఇగా స్వియాటెక్ గోడకు కొట్టిన బంతిలా తిరిగొచ్చింది. ఏడాదంతా కష్టాల కడలి, గడ్డు రోజులు వెంటాడినా.. సంకల్ప బలంతో రాకెట్ అందుకుంది. వింబుల్డన్‌లో అద్భుతంగా రాణించి మహిళల సింగిల్స్ విజేతగా అవతరించింది స్వియాటెక్. తద్వారా చీకటి తర్వాత వెలుగుదారి ఉంటుందనడానికి తానే ఉదాహరణ అని చాటిందీ చాంపియన్. శనివారం జరిగిన ఏకపక్ష పోరులో అమెరికాకు చెందిన అమందా అమ్నీసిమోవాను చిత్తుగా ఓడించి తొలిసారి టైటిల్‌ను ముద్దాడిందీ టాప్ సీడ్.వింబుల్డన్ విజేతగా నిలిచిన స్వియాటెక్ ఒక్క ఏడాదిలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. 2024లో డోపింగ్ టెస్టులో పట్టబడిన ఆమె అదృష్టవశాత్తూ నిషేధం నుంచి తప్పించుకుంది. జెట్ ల్యాగ్, నిద్రలేమి నుంచి బయట పడేందుకు తీసుకున్న మందుల కారణంగానే తన శాంపిల్ పాజిటివ్ వచ్చిందని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్యకు వివరణ ఇచ్చింది. అలా బతికిపోయిన స్వియాటెక్ ఆటపై దృష్టిసారించింది. అంతలోనే వాళ్ల తాత మరణించాడు. ఆ బాధ నుంచి తేరుకునేలోపు ర్యాంకింగ్స్‌లో వెనకబడింది టెన్నిస్ స్టార్. పైగా ఏడాదిలో ఒక్క ట్రోఫీ కూడా గెలవలేకపోయింది. అయినా సరే నిరుత్సాహపడలేదు అందుకే.. వింబుల్డన్ ట్రోఫీ అందుకున్నాక ఈ ప్రయాణం చాలా కష్టంగా సాగింది. తొలిసారి ఇక్కడ టైటిల్ అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని స్వియాటెక్ తెలిపింది. ఫైనల్లో పోలాండ్ భామ ధాటికి అమందా చేతులెత్తేసింది. వరుసగా రెండు సెట్లలో ఒక్క పాయింట్ కూడా సాధించలేకపోయింది. 57 నిమిషాల పాటు సాగిన పోరులోప్రత్యర్థి ఏమాత్రం అవకాశం ఇవ్వని స్వియాటెక్ 6-0, 6-0తో జయకేతనం ఎగురవేసి తమ దేశం తరఫున వింబుల్డన్ సాధించిన తొలి ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. మొత్తంగా ఆరో గ్రాండ్‌స్లామ్ ట్రోఫీతో మెరిసిన స్వియాటెక్ విక్టరీ తర్వాత కోర్టులో గెంతులు వేస్తూ సంబురాలు చేసుకుంది.

# ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో ఇంగ్లండ్‌దే గెలుపు

## తెలుగమ్మాయికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్




ఇంగ్లండ్ గడ్డపై తొలి టీ20 సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు చివరి మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఓపెనర్ షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో పోరాడినా మిడిలార్డర్ వైఫల్యంతో భారీ స్కోర్ చేయలేకపోయింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో ఓదార్పు విజయం సాధించింది. ఇప్పటికే మూడింటా గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఐదు టీ20ల సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. ఆద్యంతం గొప్పగా రాణించి 10 వికెట్లు తీసిన తెలుగమ్మాయి శ్రీ చరణికి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. నామమాత్రమైన ఐదో టీ20లో భారత మహిళల జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. ఓపెనర్ స్మృతి మంధాన(8) విఫలమైనా.. షఫాలీ వర్మ (75) అర్ధ శతకంతో మెరుపు ఆరంభం ఇచ్చింది. ఆమె జోరుతో భారీ స్కోర్ అందుకోవడం ఖాయమనిపించింది. కానీ, చార్లీ డీన్ టాపార్డర్‌ను కూల్చి పరుగుల వేగాన్ని అడ్డుకుంది. జెమీమా రోడ్రిగ్స్(1), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15), హర్లీన్ డియోల్(4) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగగా.. రీచా ఘోష్(24), రాధా యాదవ్(14 )ల పోరాటంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది టీమిండియా

# లంచ్‌లోపే నాలుగు వికెట్లు డౌన్



లార్డ్స్ మైదానంలో భారత జట్టు పట్టుబిగించే దిశగా సాగుతోంది. పేసర్ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ నడ్డివిరిచింది టీమిండియా. మహ్మద్ సిరాజ్ (2-10) తొలి రెండు వికెట్లతో జోష్ నింపగా.. ఆ తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి (1-20), ఆకాశ్ దీప్(1-23)లు కీలక బ్యాటర్లను ఔట్ చేసి ఆతిథ్య జట్టును ఒత్తిడిలోకి నెట్టారు. రిస్కీ షాట్లు ఆడుతూ పైచేయి సాధించాలనుకున్న హ్యారీ బ్రూక్(23)ను బౌల్డ్ చేసిన ఆకాశ్ ఇంగ్లండ్‌ను ఆత్మరక్షణలో పడేశాడు. లంచ్ టైమ్‌కు జో రూట్ (17 నాటౌట్), బెన్ స్టోక్స్ (2 నాటౌట్)లు అజేయంగా నిలవగా 4 వికెట్ల నష్టానికి 98 రన్స్ చేసిన స్టోక్స్ సేన 98 ఆధిక్యంలో ఉంది.లార్డ్స్‌లో నాలుగో రోజు తొలి సెషన్‌లో భారత బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టించారు. దాంతో ఇంగ్లీష్ ఆటగాళ్లు తమదైన బజ్ బాల్ ఆడలేక అవస్థలు పడ్డారు. పేసర్ సిరాజ్ ఆదిలోనే రెండు వికెట్లు పడగొట్టి ఆతిథ్య జట్టుకు షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ బెన్ డకెట్(12)ను ఔట్ చేసిన అతడు.. ఆ తర్వాత ఓలీ పోప్(4)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. డీఎస్పీ ధాటికి 42 పరుగుల వద్ద స్టోక్స్ సేన రెండో వికెట్ కోల్పోయింది.దాంతో ఇంగ్లీష్ ఆటగాళ్లు తమదైన కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవాలనుకున్న జాక్ క్రాలే (22)ను నితీశ్ రెడ్డి బోల్తా కొట్టించాడు.ఆ తర్వాత బజ్ బాల్ తరహా ఆటతో ఒత్తిడి పెంచాలనుకున్న హ్యారీ బ్రూక్ (23)ను ఆకాశ్ దీప్ బౌల్డ్ చేసి నాలుగో వికెట్ అందించాడు. చూస్తుండగానే కీలక బ్యాటర్లు పెవిలియన్ చేరడంతో జట్టను గట్టెక్కిచే బాధ్యతను జో రూట్(4), బెన్ స్టోక్స్(2 )లు భుజాన వేసుకున్నారు. వీళ్లిద్దరూ లంచ్ టైమ్‌కు ఐదో వికెట్‌కు రన్స్ జోడించారు. భోజన విరామం తర్వాత ఈ ద్వయాన్ని, జేమీ స్మిత్‌ను త్వరగా ఔట్ చేస్తే ఐదు టెస్టుల సిరీస్‌లో గిల్ సేన ముందంజ వేసే అవకాశముంది.

# ట్రెండింగ్ పేజీని మూసివేయనున్న యూట్యూబ్.




ఎ ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ ట్రెండింగ్ పేజీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రెండింగ్ పేజీని 2015లో ప్రారంభించగా.. వైరల్ వీడియోలు, బ్రేకింగ్ న్యూస్, టాప్ మ్యూజిక్ రిలీజ్‌లను హైలైట్ చేసేందుకు అవకాశం ఉండేది. దాదాపు దశాబ్దకాలం పాటు యూజర్లకు ట్రెండింగ్ కంటెంట్‌ను అందించిన ఈ ఫీచర్‌ను ఈ ఏడాది జులై 21 నుంచి వీడ్కోలు పలుకనున్నది. వినియోగదారుల వ్యూయింగ్ హ్యాబిట్స్‌లో వచ్చిన మార్పులతో పాటు ప్లాట్‌ఫామ్ అభివృద్ధికి అనుగుణంగా మూసివేయాలని నిర్ణయించినట్లు యూట్యూబ్ పేర్కొంది. యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ గతంలో యూజర్లకు ప్లాట్‌ఫామ్‌లో పాపులర్ కంటెంట్‌ను తెలుసుకునేందుకు ఓ మెయిన్ డెస్టినేషన్‌గా ఉన్నది. ఈ పేజీలో వీడియోలు అన్ని వర్గాల నుంచి, ముఖ్యంగా హై క్లిక్ రేట్‌తో ఉన్నవి కనిపించేవి. గత కొంతకాలంగా యూజర్ల అలవాట్లు మారుతూ వస్తున్నాయి.యూట్యూబ్ అధునాతన రికమెండేషన్ అల్గారిథమ్‌లు హోమ్‌పేజీల ద్వారా ట్రెండింగ్ కంటెంట్‌ను నేరుగా అందిస్తుండడంతో ట్రెండింగ్ పేజీకి ఆదరణ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం యూజర్లు షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్‌లు, సెర్చ్ సజెషన్స్ ద్వారా ట్రెండ్స్‌ను ఫాలో అవుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రెండింగ్ పేజీ స్థానంలో, యూట్యూబ్ చార్ట్స్, కస్టమైజ్ చేసిన రికమెండేషన్‌లపై యూట్యూబ దృష్టి పెట్టనున్నది. ఈ చార్ట్స్ విభాగాల వారీగా ట్రెండింగ్ కంటెంట్‌ను అందించనుండగా.. యూజర్లకు మరింత నిర్దిష్టమైన కంటెంట్ డిస్కవరీ అనుభవాన్ని అందించనున్నది. అదనంగా, క్రియేటర్‌లకు సహాయం చేసేందుకు యూట్యూబ్ స్టూడియోలోని ఇన్‌స్పిరేషన్ ట్యాబ్ తదితర ఫీచర్స్‌ను కొనసాగించనున్నది. ఇవి కొత్త ట్రెండ్‌లను గుర్తించడంలో సహాయపడనున్నాయి. కొత్త కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహించేందుకు 'హైప్' ఫీచర్ తదితర కొత్త టూల్స్‌ను యూట్యూబ్ పరిచయం చేయనున్నది.

# మళ్లీ టెస్టులు ఆడాలని ఉంది.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి




ఆస్ట్రేలియా పర్యటనలో సారథిగా చిరస్మరణీయ విజయాలు అందించిన అజింక్యా రహానేజట్టుకు దూరమై రెండేళ్లు కావొస్తుంది. అతడు చివరిసారిగా వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో వైట్ జెర్సీ వేసుకున్నాడు. దేశవాళీ టోర్నీలు, ఐపీఎల్‌లో అదిరిపోయే బ్యాటింగ్‌తో చెలరేగుతున్న ఈ మాజీ కెప్టెన్ మరోసారి టెస్టుల్లో ఆడాలనుకుంటున్నాడట. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో తనకు అవకాశం ఇవ్వాలని సెలెక్టర్లను కోరుతున్నాడు రహానే.ఇంగ్లండ్ పర్యటనతో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికవ్వడంతో పునరాగమనంపై ఆశలు పెంచుకుంటున్నాడు రహానే. తనకు ఒక్క ఛాన్స్ ఇస్తే చాలు సుదీర్ఘ ఫార్మాట్‌లో మెరుపులు మెరిపిస్తానంటున్నాడీ 37 ఏళ్ల క్రికెటర్. ఈమధ్యే స్కై స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నాకు టెస్టు క్రికెట్ ఆడాలని ఉంది. ఇప్పటికీ నాకు సుదీర్ఘ ఫార్మాట్ అంటే చాలా ఇష్టం. అందుకే.. సెలెక్టర్లతో మాట్లాడేందుకు ప్రయత్నించాను. కానీ, వాళ్ల నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కమ్ బ్యాక్ కోసం చూస్తున్న నాకు తలుపులు మూసేశారు' అని ఈ ముంబై సారథి వాపోయాడు.

# యూరోపియన్ దేశాలకు ట్రంప్ షాక్



30 శాతం టారిఫ్‌ను విధించిన అమెరికా అధ్యక్షుడు యూరోపియన్ దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ షాకిచ్చారు. ఆయా దేశాల నుంచి దిగుమతవుతున్న వస్తువులపై 30 శాతం టారిఫ్‌ను విధిస్తున్నట్టు శనివారం ప్రకటించారు. దీంతో ఫ్రెంచ్, ఇటలీ, జర్మనీ, స్పానిష్ దేశాల నుంచి దిగుమతవుత్ను చీజ్, లెదర్ గూడ్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయి.ఈయూ దేశాలకు చెందిన ఉత్పత్తులపై 20 శాతం ప్రతీకార సుంకాలను విధించనున్నట్టు ఏప్రిల్ నెలలో ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి క్రమంలో ఈ సుంకాన్ని 50 శాతానికి పెంచిన్న ట్రంప్..ఈసారి కాస్త కరుణించి 30 శాతానికి కుదించారు. ప్రతీకార సుంకాల విధింపుపై 27 మంది సభ్యులు కలిగిన ఈయూ ఎగ్జిక్యూటివ్ కమిషన్ అధ్యక్షుడు దీనిపై ఆశావాదంతో ఉన్నారు.యూరోపియన్ దేశాలు కూడా..అమెరికా విధించిన ప్రతీకార సుంకాలకు బదులుగా యూరోపియన్ దేశాలు కూడా అంతే స్థాయిలో పన్ను విధించడానికి సిద్ధమవుతున్నాయి. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న గొడ్డు మాంసం, వాహన విడిభాగాలు, బీర్లు, బోయింగ్ విమానాల తయారీలో వినియోగించే కీలక విడిభాగాలు సైతం అధికంకానున్నాయి.ప్రస్తుతం యూరం పియన్-అమెరికా దేశాల మధ్య 2024లో 1.7 ట్రిలియన్ యూరోలు(2 ట్రిలియన్ డాలర్లు) మేర వాణిజ్యం జరిగింది. సరాసరిగా రోజుకు 4.6 బిలియన్ యూరోల వాణిజ్యం జరిగినట్టు ఈయూ గణాంకాల శాఖ వెల్లడించింది. అమెరికా నుంచి యూరప్‌కు అత్యధికంగా క్రూడాయిల్, ఫార్మాస్యూటికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్, ఆటోమొబైల్స్, మెడికల్, డయగ్నిస్టిక్ పరికరాలు అవుతున్నాయి. అలాగే యూరోపియన్ దేశాల నుంచి అమెరికాకు ఫార్మా స్యూటికల్స్, కార్లు, ఎయిర్‌క్రాఫ్ట్, కెమిక , అవుతున్నాయి.

# టాటా ఈవీలపై భారీ డిస్కౌంట్ రూ.50 వేల వరకు రాయితీ ఇస్తున్న సంస్థ




న్యూఢిల్లీ, జూలై 12: కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ దిగ్గజాలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఒకవైపు ధరలను పెంచుతూనే మరోవైపు రాయితీల రూపంలో కస్టమర్లను కొనుగోళ్ల వైపు ఆకర్షిస్తున్నాయి. దీంట్లోభాగంగా ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్..తన ఈవీ మాడళ్లపై రూ.50 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు ప్రకటించింది.ప్రస్తుతం సంస్థ కర్వ్ ఈవీ, హారియర్ ఈవీలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. స్వల్పకాలం మాత్రమే అందుబాటులోవుండనున్న ఈ ఆఫర్ ఎంపిక చేసిన నగరాల్లో అందిస్తున్నది. టాటా టియాగో ఈవీపై రూ.40 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపింది. దీంట్లో రూ.20 వేలు నగదు రూపంలో డిస్కౌంట్, మరో రూ.20 వేలు ఎక్స్చేంజ్ బోనస్ కింద పొందవచ్చునని తెలిపింది.అలాగే టాటా పంచ్ ఈవీపై కూడా రూ.20 వేల నగదు ప్రయోజనాలు, మరో రూ.20 వేలు ఎక్స్చేంజ్ బోనస్ కింద లభించనున్నాయి. అలాగే మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్ మాడల్‌పై రూ.30 వేలు డిస్కౌంట్ కల్పిస్తున్నది. దీంతోపాటు అదనంగా ఆరు నెలలపాటు ఉచితంగా చార్జింగ్, లాయల్టీ ప్రయోజనాలు కూడా అందిస్తున్నది. అలాగే కర్వ్ ఈవీపై రూ.50 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించింది. దీంతోపాటు ఆరు నెలలపాటు టాటా పవర్ చార్జింగ్ స్టేషన్లలో ఉచితంగా చార్జింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది.

# కేటీఎం నయా బైకు..ప్రారంభ ధర రూ.3.03 లక్షలు



పుణె, జూలై 12: ప్రీమియం స్పోర్ట్స్ మోటర్‌సైకిళ్ల తయారీ సంస్థ కేటీఎం..దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను పరిచయం చేసింది. అడ్వెంచర్ ఎక్స్ 390 మాడల్‌ను ఆధునీకరించి మళ్లీ విడుదల చేసిందిరెండు రకాల్లో లభించనున్న ఈబైకు రూ.3,03,125, మరో మాడల్ రూ.3,52,825 ధరల్లో లభించనున్నది. ఈ ధరలు పుణె షోరూంనకు సంబంధించినవి. యాంటీ బ్రేక్ సిస్టమ్, క్రూయిజ్ కంట్రోల్, యాంటీ బ్రేకింగ్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో రూపొందించింది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# బోల్డ్ కంటెంట్.. వర్జిన్ బాయ్స్ ఎలా ఉందంటే




వర్జిన్ బాయ్స్' టైటిల్ రిలీజ్ అయినప్పటి నుంచి సినిమాకు క్రేజ్ పెరిగింది. టైటిల్‌ను బట్టి ఈ సినిమాలో అసలు ఏముందో అనే చర్చ మొదలైంది. దానికి తగ్గట్టే సాంగ్స్, ట్రైలర్లు హాట్‌హాట్‌గా ఉండటంతో ఇంకాస్త బజ్ పెరిగింది. ఇంకా 'మనీ రెయిన్ ఇన్ థియేటర్స్', 'టికెట్ కొట్టు %-% ఐఫోన్ పట్టు' కాన్సెప్ట్‌లతో ప్రేక్షకుల దృష్టిని సినిమా వైపు మళ్లించారు మేకర్స్. గీతానంద్, మిత్రాశర్మ, శ్రీహాన్, రోనీత్, జన్నీఫర్, అన్షుల, సుజిత్ కుమార్ అభిలాష్ కీలక పాత్రలు పోషించారు. దయానంద్ దర్శకత్వంలో రాజా దారపునేని నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుందో చూద్దాం.ఆర్య (గీతానంద్), డుండీ (శ్రీహన్), రోనీ (రోనీత్) బీటెక్ స్టూడెంట్స్. ముగ్గురూ వర్జిన్స్. తమ క్లాస్‌మేట్ ఇచ్చిన పార్టీలో చైల్డ్ హుడ్ ఫ్రెండ్ (కౌశల్ మంద) ఓ ఛాలెంజ్ విసురుతాడు. డిసెంబర్ 31లోపు వర్జినిటీ కోల్పోవాలన్నది అతని ఛాలెంజ్. సరయు (మిత్రా శర్మ)ను ఆర్య ప్రేమిస్తాడు. ఆ అమ్మాయి క్లాసికల్ డ్యాన్సర్. కాలేజీలో డ్యాన్స్ కాంపిటీషన్ కోసం రాధాకృష్ణులుగా సరయు, ఆర్య సెలెక్ట్ అవుతారు. లైలా (జెన్నిఫర్)తో డుండీ ప్రేమలో పడతాడు. రోనీకి ఓ అమ్మాయి (అన్షులా ధావన్) సెట్ అవుతుంది. ముగ్గురు అబ్బాయిలకు ప్రేమలో ఆ అమ్మాయి ఎటువంటి పరీక్షలు పెట్టారు? వాళ్ళ మధ్య దూరం పెరగడానికి కారణం ఏంటి? డిసెంబర్ 31లోపు తాము ప్రేమించిన అమ్మాయిలతో ఆ అబ్బాయిలు శారీరకంగా కలిశారా? లేదా? అనేది కథవిశ్లేషణ:తెలుగులో అడల్ట్ కామెడీ సినిమాలు అరుదుగా వస్తుంటాయి. ఒకరిద్దరు దర్శకులు మినహా మన దర్శకులు హద్దు దాటకుండా సినిమాలు చేస్తారు. బోల్డ్ కథల వైపు మన దర్శకులు పెద్దగా వెళ్లరు. అయితే 'వర్జిన్ బాయ్స్'తో అదే చేసి చూపించాలని ముందే డిసైడ్ అయినట్లున్నారు దర్శకుడు దయానంద్. తమ సినిమా పెద్దల కోసమే అని ముందు నుంచే ప్రమోట్ చేసుకున్నారు. యువత నేపథ్యంలో సాగే కథ ఇది. కాలేజీలో కొత్తగా చేరిన యువతలో చాలా మందికి గర్ల్‌ఫ్రెండ్ ఉండాలని, వర్జినిటీ కోల్పోవాలని కోరిక ఉంటుంది. అదే మెయిన్ పాయింట్‌గా తీసుకుని దర్శకుడు ఈ సినిమా తీశారు. వర్జినిటీ కోల్పోవడానికి సిద్ధమైన ముగ్గురు యువకుల కథను ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇలాంటి కథలో అడల్ట్ కంటెంట్ ఎంత ఉన్న చివర్లో ఓ సందేశం వదలడం కామన్.ఈ సినిమా విషయంలో కూడా అదే జరిగింది. సినిమా ప్రారంభం నుంచి క్లైమాక్స్ ముందు వరకూ గ్లామర్, డబుల్ మీనింగ్ డైలాగ్‌లతో నడిపించారు. అయితే కథకు తగ్గట్లుగా అక్కడక్కడ బోల్డ్ జోక్స్, స్కిన్ షో బాగానే ఉంది. కాకపోతే రైటింగ్‌లో బలం లేకపోవడంతో సాదాసీదాగా సినిమా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు ప్రేక్షకులను విసిగిస్తాయి. అయితే ఓ సెక్షన్ ఆడియన్స్ ఏదైతే కోరుకుని సినిమాకు వెళ్తారో అలాంటి వారికి మాత్రం ఈ సినిమా బాగా కనెక్ట్ అవుతుంది. ఇప్పటికే తెలుగులో చూసిన కొన్ని సినిమాలు ఈ సినిమాలో కనిపిస్తాయి. దర్శకుడు ఎలాంటి మొహమాటాలు పెట్టుకోకుండా అడల్ట్ జోక్స్, హీరోయిన్స్ గ్లామర్ మీద నమ్మకం పెట్టుకున్నారు. ఛాన్స్ దొరికిన ప్రతి సన్నివేశంలో గ్లామర్ హద్దులు మీరి చూపించారు. ఫైనల్‌గా వర్జినిటీ కోల్పోవడం కంటే నిజమైన ప్రేమే ముఖ్యమనే సందేశంతో ఫినిషింగ్ ఇచ్చారు.నటీనటుల విషయానికొస్తే..ఆర్య పాత్రలో గీతానంద్ ఫర్వాలేదనిపించారు. హీరోయిజం కోసమే అన్నట్లు బలవంతంగా అతనికి ఓ ఫైట్ ఇచ్చారు. మిత్రా శర్మ నటన గురించి పెద్దగా మాట్లాడుకోవల్సిన పనిలేదు. గ్లామర్‌కే పరిమితమైంది. జెన్నిఫర్, అన్షులా బాగానే చేశారు. అందాల ప్రదర్శనలో ఎక్కడా తక్కువ చేయలేదు. శ్రీహాన్ నటన ఓవర్‌గా అనిపించినా కాస్త హాస్యం పంచాడు. మిగతా ఆర్టిస్టులు ఓకే అనిపించారు. స్మరణ్ సాయి సంగీతం ఫర్వాలేదనిపించింది. బ్యాగ్రౌండ్ స్కోర్ మాత్రం బావు0ది. ఎడిటింగ్ కూడా ఓకే.. సినిమాటోగ్రఫీ కొంత వరకూ సినిమాకు ఎసెట్. నిర్మాత బాగానే ఖర్చు పెట్టారు. దర్శకుడు దయానంద్ బోల్డ్ కథను ప్రేక్షకులకు చెప్పాలనుకున్నాడు అదే స్క్రీన్ మీద చూపించాడు. బోల్డ్ జోక్స్ కూడా బాగానే వేశాడు. యువతే టార్గెట్‌గా ఈ సినిమా తీశారు. అడల్ట్, బోల్డ్ కంటెంట్ కోరుకునే వారికి ఈ సినిమా సంతృప్తినిస్తుంది.

# మీ పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలి



తమిళనాడు రాష్ట్రంలో అజిత్ కుమార్ అనే సెక్యూరిటీ గార్డు కస్టోడియల్ డెత్ సంచలనం రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ ఆదివారం చెన్నైలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో 'తమిళగ వెట్రి కళగంపార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రం నుంచి తమకు కావాల్సింది సారీ కాదని, న్యాయమని అన్నారు.నిరసన కార్యక్రమంలో నటుడు విజయ్ నల్ల చొక్కా ధరించారు. చేతిలో 'సారీ కాదు, మాకు న్యాయం కావాలి' అని రాసిపెట్టి ఉన్న ప్లకార్డును పట్టుకున్నారు. అనంతరం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టీవీకే శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి ఎక్కువగా సారీ అనే సమాధానమే వినిపిస్తోందని విమర్శించారు. అన్నా యునివర్సిటీ కేసు నుంచి అజిత్ కుమార్ కేసు వరకు డీఎంకే పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలని ప్రశ్నించారు.కోర్టులే జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయని, అలాంటప్పుడు ప్రభుత్వంతో పనేముంది, ముఖ్యమంత్రితో అవసరం ఏముందని విజయ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతుడు అజిత్ కుమార్ పేద కుటుంబం నుంచి వచ్చిన యువకుడని, ఈ ఘటన అనంతరం సీఎం సారీ చెప్పారని అన్నారు. డీఎంకే పాలనలో ఇప్పటివరకు 24 మంది కస్టడీలో మరణించారని, వారందరికి కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అజిత్ కుమార్ కుటుంబానికి ఇచ్చినట్లే ఆ బాధిత కుటుంబాలకు కూడా పరిహారం ఇవ్వాలన్నారు. కాగాశివగంగై జిల్లా తిరుప్పువనం సమీపంలోని మడపురంలో భద్రకాళియమ్మన్ ఆలయానికి ఇటీవల వచ్చిన ఇద్దరు మహిళా భక్తుల నగలు పోయాయి. ఈ కేసులో ఆలయ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న అజిత్‌కుమార్‌తో సహా పలువురిని పోలీసులు విచారించారు. ఈ క్రమంలోఅజిత్‌ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిసింది.దాంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (%జదీ×%) విచారిస్తోంది. అజిత్ ఒంటిపై 44 గాయాలున్నట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. పోలీస్ కస్టడీలో అతడు తీవ్రమైన హింసకు గురైనట్లు వైద్యులు తెలిపారు. గుండె, కాలేయం లాంటి అంతర్గత భాగాల్లో తీవ్ర రక్తస్రావం అయినట్లు వెల్లడించారు.

# సూపర్ మ్యాన్ ఎలా ఉందంటే





విశ్వవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న భారీ హాలీవుడ్ చిత్రం సూపర్‌మ్యాన్: లెగసీ శుక్రవారం వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ఇప్పటికే చాలా దేశాల్లో పెయిడ్ ప్రీమియర్స్, నైట్ షోలు పడగా మన దేశంలోనూ చాలా ప్రాంతాలలో షోలు పడిపోయాయి. ఓ బాలీవుడ్, టాలీవుడ్ స్ట్రెయిట్ భారీ చిత్రం థియేటర్‌కు వచ్చిందా అనే రేంజ్‌లో 1000కి పైగా థియేటర్లలో విడుదలై ఇండియన్ బాక్సాపీసును షాక్ గురి చేస్తోంది. ఈ సినిమా నుంచి డేవిడ్ కోరెన్‌స్వెట్ కొత్త సూపర్‌మ్యాన్‌గా కనపడనుండగా రాచెల్ బ్రాస్నహన్, నికోలస్ హౌల్ట్ కీలక పాత్రల్లో నటించారు. గతంలో భారీ విజయవంతమైన చిత్రాలు సూసైడ్ స్క్వాడ్, గార్డియన్స్ ఆఫ్ ది గెలక్సీ సినిమాలను తెరకెక్కించిన జేమ్స్ గన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం విశేషం. మరైతే ఇప్పటికే ఈ చిత్రం చూసిన వారు ఎలాంటి రివ్యూలు ఇస్తున్నారో, ఇచ్చారో, వారి అభిప్రాయాలేంటో ఇక్కడ చూద్దాం.ఆరంభమే.. ఓ మిషన్‌లో పాల్గొని బాగా దెబ్బతిని పడి ఉన్న సూపర్ మ్యాన్‌ను చూయిస్తూ ఈ చిత్రం ప్రారంభం అవుతుంది. లూథర్ అనే వ్యక్తి ఎలాగైనా సూపర్ మ్యాన్‌కు ప్రజల్లో ఉన్న మంచి గుర్తింపును, ఫాలోయింగ్‌ను పూర్తిగా డిస్ట్రాయ్ చేసి అతన్ని నాశనం చేయాలని ప్రయత్నం చేసి అనేక కుట్రలతో ఓ వీడియో రిలీజ్ చేస్తాడు. దాంతో సూపర్‌మ్యాన్‌కు అంతటా చెడ్డ పేరు వస్తుంది. జనంలో తిరగలేని పరిస్థి ఏర్పడుతుంది. అదే సమయంలోప్రపంచాన్ని నాశనం చేసే శక్తులు రంగంలోకి దిగుతాయి. అందులో సూపర్ పవర్స్ ఉన్న విలన్ లవర్ సైతం ఉంటుంది. ఈ నేపథ్యంలో హీరో కోల్పోయిన తన పరువుని తిరిగి ఎలా సంపాదించుకున్నాడు, ఆ స్ట్రాంగ్ విలన్లను ఎలా అడ్డుకున్నాడనే పాయింట్‌తో సినిమా సాగుతుంది. %అయితే.. ఈ సినిమా ఇప్పటివరకు వచ్చిన అన్ని సూపర్ మ్యాన్ మ్యాన్ చిత్రాలను మించి ఉందని, ఎక్కడా తప్పు పట్టడానికి, వేలెత్తి చూపడానికి అస్కారం లేకుండా ఉందని ఘంటాపథంగా చెబుతున్నారు. చాలా రోజుల తర్వాత అదిరిపోయే సూపర్ హీరో మూవీ వచ్చిందని, ఎక్కడా డిస్సపాయింట్ చేయదని, ఇంటిల్లి పాది చెబుతున్నారు. ముఖ్యంగా విలన్‌తో వచ్చే మొదటి సన్నివేశం, ఆపై హీరోయిన్‌తో రొమాన్స్, గొడవ సాన్లు ప్రేక్షకులను ఇట్టే ఆకట్టుకుంటాయని వారి పాత్రలు హైలెట్‌గా ఉన్నాయని కామెంట్లు పెడుతున్నారు. అదేవిధంగా హీరో కుక్క క్రిప్టో సైతం మంచి మార్కులు కొట్టేస్తుందని పిల్లు బాగా ఇష్ట పడతారని అంటున్నారు.ఇక అన్నింటికి మించి విజువల్ ఎఫెక్ట్స్ మోస్ట్ అడ్వాన్స్‌గా, అద్భుతంగా ఉన్నాయని, ఇటీవల ఇంత ఫర్ ఫెక్ట్ గ్రాఫిక్స్ చూడలేదని, కలర్ కరెక్షన్ కూడా బాగా సెట్టయిందని అంటున్నారు. అంతేగాక హాక్ గర్ల్, మిస్టర్ టెర్రిఫిక్, గై గార్డన్ పాత్రలు ఆకట్టుకుంటాయని, మధ్యలో వచ్చే జస్టిస్ లీగ్ మెంబర్స్, సర్‌ప్రైజ్ క్యామియోస్ మంచి ఎనర్జీ ఇస్తామని పోస్టులు పెడుతున్నారు. యాక్షన్ సన్నివేశాలు, వాటిని చిత్రీకరించిన విధానం నభూతో అన్న రీతిలో ఉన్నాయని, కేవలం యాక్షన్ కాకుండా ఫ్యామిలీ అంతా కలిసి మిస్ చూడాల్సిన అని ఈ మధ్య మంచిసిని మారాలేని చూస్తే స్టన్ అవుతారంటూ సూపర్‌మ్యాన్: లెగసీ ఆకాశానికెత్తేస్తూ ఒది ట్వీట్లు చేస్తున్నారు.

# విలక్షణమే కోటకు సలక్షణం



కోట శ్రీనివాసరావు ఇక లేరు అన్న వార్త తెలుగువారిని విషాదంతో ముంచెత్తింది. కోట శ్రీనివాసరావు విలక్షణమైన అభినయాన్ని తలచుకొని కొందరు ఆయనను మరో నాగభూషణంగా అభివర్ణించారు. కొందరు రావు గోపాలరావుతోనూ, మరికొందరు నూతన్ ప్రసాద్ తోనూ పోల్చారు. నిస్సందేహంగా కోటతో పోల్చిన వారందరూ ప్రతిభావంతులే. బహుశా, కోట కొన్ని చిత్రాలలో అంతకు ముందు వారు ధరించిన తరహా పాత్రలు పోషించి ఉండవచ్చు. అందువల్ల జనం ఆ మహానటులతో కోటనూ పోల్చారేమో అనిపిస్తుంది. పలువురిని అనుసరించినా, కోట తనకంటూ ఓ ప్రత్యేకమైన బాణీని ఏర్పరచుకున్నారు. వందలాది విలక్షణమైన పాత్రలకు తన సలక్షణమైన అభినయంతో ప్రాణం పోశారు. అందువల్ల కోట తీరే వేరుగా నిలచింది. అలా ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించారు కోట.నాగభూషణం లాగా కామెడీని మిళితం చేసి పలు చిత్రాలలో కోట విలన్ గా మెప్పించారు. ఆయన లాగే కొన్ని సినిమాల్లో లేడీ గెటప్ లోనూ మురిపించారు కోట. అయితే 'రెండిళ్ళ పూజారి'లో థర్డ్ జెండర్ గా నటించి కోట అలరించిన తీరును ఎవరూ మరచిపోలేరు. రావు గోపాలరావు లాగా కూడా సీరియస్ గా కొన్నిసార్లు, కామెడీతో మరికొన్ని మార్లు ప్రతినాయక పాత్రలు ధరించి ఉండవచ్చు. కానీ, తన గాత్రంతో వైవిధ్యం ప్రదర్శించారు కోట. నూతన్ ప్రసాద్ లాగా వాచికాభినయంతో కోట కూడా మైమరపించారు. అయితే తెలుగునేలపైని యాసలన్నిటినీ అచ్చు ఆ ప్రాంతాల్లోని వారు మాట్లాడే తీరునే వల్లించి జనం మనసులు గెలిచారు కోట. 'సెగట్రీ...' అంటూ రావు గోపాలరావులాగే కోట అభినయించిన దాఖలాలూ ఉన్నాయి. రావు గోపాలరావుకు మల్లె రాజకీయాల్లోనూ రాణించిన వైనమూ కోటలో కనిపిస్తుంది. అయితే ఎవరిని అనుసరించినా, వారి పంథాను మాత్రం అనుకరించకుండా తనకంటూ ఓ ప్రత్యేక బాణీ ఏర్పరచుకున్నారు కోట. అందువల్లే కోట ఇకలేరన్న వార్త తెలియగానే ఇంతమంది మహానటులను గుర్తు చేసుకోవలసి వచ్చింది. వారి సరసన కూర్చోదగ్గ మేటి నటుడు కోట. అందులో ఏ మాత్రం సందేహం లేదు.'ప్రతిఘటన'లో కాశయ్య పాత్రలో కోట అభినయం చూసి, కొందరు నటులు గుర్తుకు రావచ్చు. అయితే "హై కమాండ్ నడిగి చెబుతా..." అని తనదైన వాచకంతో సాగిన కోట నటన ... కాదు ఇతను ప్రత్యేకం అనిపించక మానదు. పిసినారి పాత్రల్లో పైన పేర్కొన్న నటులందరూ అలరించారు. కానీ, గుమ్మానికి కోడిని వేలాడ దీసి 'చికెన్ బిర్యానీ' తింటున్నంత ఎక్స్ ప్రెషన్ ఇచ్చారే – ఆ సీన్ లో ఆయనకంటే సీనియర్ గా జంధ్యాల సినిమాల్లో కనిపించిన సుత్తి వీరభద్రరావును సైతం పక్కకు నెట్టి మార్కులు పట్టేసిన తీరును మరచిపోగలమా? 'శ్రీకనకమాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'లో యెల్లా పాపారావు పాత్రలోనూ కొందరిలా కనిపిస్తారు. కానీ, వారందరికంటే భిన్నంగా వాగ్దాటితో తన బాణీ వేరని తేల్చి పారేస్తారు. 'శివ'లో కితకితలు పెట్టకుండానే మాచిరాజు పాత్రను రక్తి కట్టించారే – అది చూడగానే అది కదా విలక్షణమంటే అనిపించక మానదు. జంధ్యాల 'జయమ్ము నిశ్చయమ్మురా'లో సినిమా పిచ్చి పటేల్ గా నటించిన కోటను చూశాక అసలు నిన్ను ఇతరులతో పోల్చలేమయ్యా అని అంగీకరించేస్తారు.ఇక తెలుగునాట 'దెబ్బలతో అబ్బా' అనిపించేలా నవ్వించారు కోట. ఆయనను హీరోలు కొట్టినప్పుడు నవ్వులు పూసేవి. అలాగే కోట, బాబూ మోహన్ కలిసి 'తన్నుల'తో టన్నుల కొద్దీ హాస్యాన్ని తెలుగువారి సొంతం చేసిన తీరునూ మరచిపోగలమా? అంతకు ముందు కొందరు మహానటులు మాయల ఫకీర్లుగా రక్తి కట్టించారు. వారి వికృత వేషధారణ చూసి జనం జడుసుకున్నారు కూడా! అంత కంటే విలక్షణంగా 'గణేశ్' చిత్రంలో వికృతరూపంతో విలనీని పండించిన కోటకు జనం జేజేలు కొట్టకుండా ఉండలేకపోయారు. కాసులకోసం ఏమైనా చేసే కక్కుర్తి వెధవల పాత్రల్లోనూ కోట అలరించిన తీరు అనితరసాధ్యమే అనిపిస్తుంది. 'ఆమె'లో అలాంటి పాత్రతోనే విధవరాలయిన కొడుకు భార్యనే డబ్బుల కోసం సొంతం చేసుకోవాలని చూసే పాత్రలోనూ కోట మెప్పించారు. ఆ పాత్రలో కోట మెప్పించక పోతే, కట్టుకున్న పెళ్ళామే అతడిని నరికి పారేస్తుంటే 'అలా జరగాల్సిందే... 'అని జనం కసిగా అనేవారు కారు.కేవలం కితకితలు పెట్టి నవ్వించడం వల్లో, భయపెట్టి ప్రతినాయక పాత్రలు ధరించడం వల్లో కోటను మహానటుడు అంటే అది కొంతే అవుతుంది. ఆయనలోని మరోకోణం పలు చిత్రాలలో కన్నీరూ పెట్టించింది. "లిటిల్ సోల్జర్స్, ఆ నలుగురు" సినిమాలు అందుకు నిదర్శనం. కోటలోని విలక్షణానికి రంకెలు వేస్తూ 'నంది' ఆయన ఇంట ఎనిమిది సార్లు వచ్చి చేరింది. నాలుగు సార్లు బెస్ట్ విలన్ గా, మూడు సార్లు బెస్ట్ కేరెక్టర్ యాక్టర్ గా, ఓ సారి బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ గా నంది అవార్డులను సొంతం చేసుకున్నారు కోట. ఆయన ఇక లేరు అన్న వార్త అభిమానులను ఆవేదనతో ముంచెత్తక మానదు. కానీ, ఆ నటనల కోట ఏనాడూ బీటలు వారదు. భవిష్యత్ లోనూ చెక్కుచెదరని దుర్గంలా నిలచే ఉంటుంది. శ్రీనివాసరావు ధరించిన వందలాది విలక్షణమైన పాత్రలు ఆ కోటను పరిరక్షిస్తూనే ఉంటాయి.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయిన నటి అనసూయ



ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్ ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయింది. 'ట్రఫుల్ ఇండియా' అనే ఆన్‌లైన్ క్లాతింగ్ వెబ్‌సైట్ ద్వారా కొన్ని దుస్తులను ఆర్డర్ చేసింది ఈ అమ్మడు. వీటికి ముందుగానే డబ్బులు చెల్లించింది. అయితే ఆర్డర్ పెట్టి నెల రోజులు గడుస్తున్నా ఇంకా డెలివరీ అవ్వకపోవడంతో పాటు రీఫండ్ కూడా రాకపోవడం పట్ల అనసూయ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.ఇది దోపిడీతో సమానం అని పేర్కొన్న అనసూయ.. అనసూయ ఇంటర్ సెకండియర్ చదువుతున్నప్పుడు ఎన్‌సీసీ క్యాంప్ లో సుశాంక్ భరద్వాజ్ ఆమెను పెళ్లి చేసుకుంటానని ప్రపోజ్ చేసాడు, కానీ అప్పుడు అంగీకారం తెలుపని ఆమె ఏడాదిన్నర తర్వాత మళ్లీ ఎన్‌సీసీ క్యాంప్‌లో భరద్వాజ్‌తో స్నేహం కాస్త ప్రేమగా మరి తొమ్మిదేళ్ల పాటు ప్రేమించుకున్న తరువాత పెద్దల అంగీకారంతో ఆమెకు 2010లో సుశాంక్ భరద్వాజ్ తో వివాహమయింది.వారికి ఇద్దరు పిల్లలు. సుశాంక్ ఫైనాన్సర్, ఇన్వెస్ట్‌మెంట్ ప్లానర్.జీవితఆమె సాక్షి టెలివిజన్ లో న్యూస్ రీడర్‌గా పని చేసిన తరువాత జబర్దస్త్ (హాస్య ప్రదర్శన) లో టెలివిజన్ వ్యాఖ్యాతగా చేరింది. ఆ షో అనసూయ జీవితాన్ని ఉన్నత స్థితికి తీసుకొని వచ్చింది. తరువాత ఆమెకు సోగ్గాడే చిన్నినాయనా చిత్రంలో అక్కినేని నాగార్జున తో కలసి నటించే అవకాశం వచ్చింది. తరువాత అదే సంవత్సరం క్షణం ఒక ప్రధాన పాత్రలో నటించింది టెలివిజన్ వ్యాఖ్యాతగా ఆమె అనేక పురస్కారాలను పొందింది. వాటిలో జీ కుటుంబం అవార్డులు, స్టార్ పరివార్ అవార్డులు ముఖ్యమైనవి. ఆమె మూడుసారి జీ తెలుగు లో "ఒకరికొకరు" అవార్డులను నిర్వహించింది. ఆమె దుబాయిలో అప్సర అవార్డులు ఫంక్షన్, గామా అవార్డులలో ప్రదర్శననిచ్చింది. దేవి శ్రీ ప్రసాద్ యు.ఎస్ కచేరీలలో భాగంగా నిర్వహణలో పాల్గొందిఇలాంటి ఆన్‌లైన్ సంస్థలను నమ్మవద్దని, వస్తువులను కొనుగోలు చేయవద్దని ప్రజలను హెచ్చరించింది. తనలా ఎవరూ మోసపోకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ విషయాన్ని పంచుకున్నట్లు ఆమె తెలిపారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656